**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:302 | బుధవారం జూన్ 03, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# తెలంగాణ కోటి రత్నాలవీణ

- త్వరలోనే జాబ్ నోటిఫికేషన్లు విడుదల
- టీజీపీఎస్సీ ద్వారా విడుదల చేస్తాం
- జాబ్ నోటిఫికేషన్ల జారీ నిరంతర ప్రక్రియ
- న్యాయపరమైన సమస్యలు లేకుండా భర్తీ
- 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాం
- నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తాం
- అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- విజన్-2047 లక్ష్యం దిశగా ముందుకు..
- కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టాం
- నాటి నుంచి రాష్ట్ర హితంకై శ్రమిస్తున్నాం
- రాచరికం, పెత్తనాన్ని సమాజం సహించదు
- నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదు
- ప్రజాకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం
- రుణమాఫీతో రైతులను రుణ విముక్తి చేశాం
- తొలి ఏడాదిలోనే రూ.22 వేల కోట్లు జమ
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి
- సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం చిత్తశుద్ధి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తాం
- మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతాం
- మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు
- రాష్ట్ర మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి వెల్లడి
- ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ విషెస్
- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ







తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే పలు జాబ్ నోటిఫికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం... రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదన్నారు. ప్రత్యేక తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకలలో భాగంగా విధుల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు పోలీసు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విశిష్టసేవా పురస్కారాలను ప్రదానం చేశారు. "పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది" అన్న ప్రజాకవి కాళోజీ నారాయణరావు మాటలను సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. కాళోజీ స్ఫూర్తితోనే తాము అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర ప్రజల హితం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, తమది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వం అన్నారు. గత 30 నెలల తమ పాలనలో ప్రజా సంకల్పాన్ని నిజం చేయడంలో విజయవంతం అయినట్లు పేర్కొన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతులను వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ఈ వేదికగా హామీ ఇచ్చారు. పేజి 2లో ▶



## చీలిక దిశగా మమత పార్టీ: బెంగాల్ మంత్రి వ్యాఖ్యలు

తృణమూల్ కాంగ్రెస్ రెండుగా చీలడానికి సిద్ధంగా ఉందని పశ్చిమ బెంగాల్ మంత్రి తపస్ రాయ్ వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలో కనిపించిన పరిస్థితులే ఇక్కడా రానున్నాయన్నారు. ఆ రాష్ట్రంలో శివసేన పార్టీ రెండు ముక్కలైన సంగతి తెలిసిందే. పార్టీ గుర్తు విషయంలోనూ వివాదం నడిచింది. దానిని ఉద్దేశించే మంత్రి మీడియాతో మాట్లాడారు. రాజకీయంగా పెద్దగా ప్రాధాన్యం లేనివారికి టీఎంసీ చోటు కల్పించిందని.. అందుకే ఇప్పుడు పార్టీలో అంతర్గతంగా నెలకొన్న అసంతృప్తి బయటపడుతోందన్నారు. టీఎంసీ విచ్ఛిన్నదిశగా ఉందని, చివరకు రాజకీయరంగం నుంచి కనుమరుగవుతుందన్నారు. ఈ నేత 2024లో తృణమూల్ కాంగ్రెస్ నుంచి భాజపాలో చేరారు. పేజి 2లో ▶

## మోదీ రాసిచ్చారు.. పవన్ చదివారు: జగదీశ్ రెడ్డి



హైదరాబాద్: ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి స్పందించారు. పవన్ వ్యాఖ్యలు అర్థరహితంగా ఉన్నాయన్నారు. తెలివితక్కువ మాటలు మాట్లాడటం మంచిది కాదన్నారు. కాంగ్రెస్, జనసేన కలిసి నాటకాలాడుతున్నాయన్న ఆయన.. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకొని డ్రామాలు ఆడుతున్నారంటూ మండిపడ్డారు. మోదీ రాసిచ్చారు.. పవన్‌కల్యాణ్ చదివారంటూ జగదీశ్ రెడ్డి ఆరోపించారు.

## రష్యాలో మంత్రి నారా లోకేశ్‌కు ఘన స్వాగతం

తెదేపా కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ రష్యా రాజధాని మాస్కో నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఇండియన్ ఎంబసీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ నిఖిలేశ్ గిరి, ప్రవాసాంధ్రులు ఘన స్వాగతం పలికారు. ఈ నెల 7 వరకు లోకేశ్ రష్యాలో పర్యటించనున్నారు. సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌లో ఆయన పాల్గొననున్నారు.



# మీ ఇష్టానికి మాట్లాడితే నేను భయపడాలా? : పవన్

- తెలంగాణపై తనకు ఎంతో ప్రేమ ఉందని, అది రాజకీయాలకు అతీతమైందని తెలిపారు.
- హైదరాబాద్‌లో అడుగు పెట్టొద్దంటూ బెదిరించడం సరికాదని, తాను బెదిరింపులకు భయపడనని స్పష్టం చేశారు.
- తెలంగాణ ప్రజలు ఎప్పుడూ తనకు అండగా నిలిచారని, జనసేన పార్టీని కూడా తెలంగాణలోనే స్థాపించామని గుర్తు చేశారు.
- తనకు అధికారంపై కాదు, మార్పుపైనే ప్రేమ ఉందని చెప్పారు.
- తెలంగాణ ప్రజలకు ఆంధ్రాపై విద్వేషం లేదని, రెండు రాష్ట్రాల ప్రజల మధ్య విభేదాలు సృష్టించవద్దని సూచించారు.



హైదరాబాద్: తెలంగాణపై తనకు ఎంతో ప్రేమ ఉందని, అది రాజకీయాలకు అతీతమైందని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణ ప్రజలు తనకు ఎన్నోసార్లు అండగా నిలిచారన్నారు. తెలంగాణ ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడిన పవన్.. తనను బెదిరించేలా మాట్లాడుతున్న వారిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పేజి 2లో ▶

# సంక్షేమం నుంచి సంక్షోభంలోకి తెలంగాణ

- పుష్కర తెలంగాణ కాస్తా ముష్కర తెలంగాణ
- తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ నేత కెటిఆర్


2లో..

# గుడ్‌న్యూస్..

## 290 పోస్టులకు టీజీపీఎస్సీ నోటిఫికేషన్




హైదరాబాద్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేళ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. వివిధ శాఖల్లో 290 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. రోడ్లు భవనాల శాఖలో 222 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ సివిల్ ఇంజినీర్, 49 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, కాలుష్య నియంత్రణ మండలిలో 19 అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు తెలిపింది. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ సివిల్ ఇంజినీర్ పోస్టులకు ఈ నెల 6 నుంచి జులై 13 వరకు; అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ పోస్టులకు ఈ నెల 8 నుంచి జులై 15వరకు; పీసీబీలో అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులకు జూన్ 10 నుంచి జులై 17వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. పూర్తి నోటిఫికేషన్లను తమ అధికారిక వెబ్‌సైట్‌లో చూడొచ్చని టీజీపీఎస్సీ కార్యదర్శి ఎం.హరిత ఓ ప్రకటనలో తెలిపారు.

## యశ్వంత్‌పుర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు తృటిలో తప్పిన ప్రమాదం


2లో..

## రాజకీయాలు అతీతంగా తెలంగాణ అభివృద్ధి

ఉద్యమకారులను గుర్తించి గౌరవిస్తాం తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి పొన్నం


2లో..

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 2, 2026:





తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను భీమారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు, భీమారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద భీమారం సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి-పున్నం చంద్, పోలంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దర్శనాల ప్రమీల-రమేష్, దాంపూర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ చేగొండ కొమురయ్య, ఆరెపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఆకుదారి వీరయ్య, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో మధుసూదన్, రైతు వేదిక వద్ద ఏవో సుధాకర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు పోడేటి రవి, భీమారం బస్టాండ్ వద్ద బీ ఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు, మండల వ్యాప్తంగా జరిగిన వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

## భద్రాచలం సబ్ కలెక్టర్ ఆఫీస్ లో తెలంగాణ ఆవిర్భావ సంబరాలు.

జనసముద్రం న్యూస్ జూన్ 2 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.



మంగళవారంనాడు 13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తున్న భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట మరియు సిబ్బంది తదితరులు

## గూడూరులో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**--జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్**



జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:



బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి,తెలంగాణ అమరవీరుల బలిదానాలను స్మరించుకుంటూ నివాళులు అర్పించిన సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్.అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన యూనిఫాం వస్త్రాలను,సానిటేషన్ వస్తువులను అందజేసిన సర్పంచ్ ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ,పాలకవర్గ సభ్యులు,భాషబోయిన బాల ప్రసాద్,తురుపునూరి అశ్విని బాలరాజ్ గౌడ్,దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్,కసగోని అరుణ సత్యం గౌడ్,బింగి సంజయ్ కుమార్ అంకర్ల శ్రీనివాస్ ముదిరాజ్,బింగి లావణ్య రమేష్,దొనకొండ శ్రీరాములు,గ్రామ కార్యదర్శి నజీర్,గ్రామ పెద్దలు,మహిళా సంఘం ప్రతినిధులు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్స్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఇష్టానికి మాట్లాడితే నేను భయపడాలా? : పవన్

మొదటిపేజీ తరువాయి

**మీరెవరయ్యా.. నన్ను బెదిరించడానికి?**

"ఈ మధ్యన కొందరు నన్ను హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడతావ్.. ఇక్కడ నీకేం పని అని అడుగుతున్నారు. అసలు మీరెవరయ్యా నన్ను బెదిరించడానికి..? బెదిరించే వాళ్ల అయ్య జాగీరా.. తెలంగాణ. మీ ఇష్టానికి మాట్లాడితే నేను భయపడాలా? నాపై దాడులు చేస్తామంటున్నారు కదా..! అందుకే నా అడ్రస్ తెలియాలనే ఇంటి వద్దే ప్రెస్‌మీట్ పెట్టా. నాకు తెలంగాణలో బెదిరింపుల కన్నా ఆంధ్రాలోనే అధికం. తెలంగాణ యువతకు అద్భుతమైన అవకాశాలు రావాలని కోరుకొనే వ్యక్తిని నేను. ఆంధ్రాలో నన్ను తిరగనివ్వం అంటే వారాహి అనుమతి ఇచ్చింది తెలంగాణ ప్రజలే. నాకు ఎన్నో ఏళ్లుగా తెలంగాణ ప్రజలు అండగా నిలిచారు. జనసేనను తెలంగాణ నడిబొడ్డున ఏర్పాటు చేశాం"

**అధికారంపై ప్రేమ లేదు..**

"తెలంగాణలో పార్టీ బలోపేతం చేయాలని మా నేతలు చాలా సార్లు అడిగారు. ఆంధ్రాలోనే అధికారం కోరుకోని వాడిని. తెలంగాణలో అధికారం ఎందుకు కోరుతాను. నాకు అధికారంపై ప్రేమకాదు.. మార్పుపైనే ప్రేమ. తెలంగాణ ప్రజలకు ఆంధ్రాపై విద్వేషం లేదు. తెలంగాణ ప్రజలు ద్వేషం పెంచుకుంటే ఒక్క ఏపీ వ్యక్తి కూడా ఇక్కడ ఉండేవారు కాదు. తెలంగాణ నలుమూలల నుంచి తిరిగిన వ్యక్తిని.. ఇప్పుడు నన్ను విమర్శించేవాళ్లు ఆదిలాబాద్ అడవుల్లో తిరగలేదు.. నేను తిరిగాను"

**బెదిరింపులకు లొంగే వాడిని కాదు..**

"నేను తెలంగాణకు వ్యతిరేకిని కాదు.. విభజించిన తీరుకు మాత్రమే వ్యతిరేకిని. సామాజిక తెలంగాణ రావాలని చెప్పి మరీ వచ్చాను. పార్లమెంటు తలుపులు మూసి విభజించిన తీరు తప్పని చెప్పా. తెలంగాణ వ్యతిరేకం అని వైఎస్ చెప్పినా, ఆయనకు ఊడిగం చేశారు. బెదిరింపులకు లొంగిపోయేవాడిని కాదు.. నేను ఇప్పటివరకు ఒక్క తెలంగాణ నాయుకుడిని కూడా ఒక్క మాట అనలేదు. నాకు రెచ్చగొట్టడం ఇష్టంలేదు.. ఎన్నోసార్లు తగ్గి ఉన్నా. గద్దర్ బతికున్న రోజుల్లో మీరంతా ఎక్కడ ఉన్నారు? గద్దర్ వచ్చి తనకు బండి కొనివ్వాలంటే రెండు రోజుల్లో కొనిచ్చాను. గద్దర్ బతికి ఉన్న రోజుల్లో ఆయనకు మీరు ఏం చేశారు?ఒక విశ్లేషకుడి వ్యాఖ్యల వల్ల గొడవ మొదలైంది. ఆ విశ్లేషకుడిపై కేసులు పెట్టిన విషయం నాకు మొదట్లో తెలియదు. నాకు తెలిశాక కేసులు వద్దు వదిలేయమని చెప్పా. ఆ తర్వాత ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్‌లు పెట్టి నన్ను తిట్టారు. తెలంగాణలో ప్రతి సమస్యకు ఆంధ్రావారే కారణమా"

**కబ్జా నిరూపిస్తే.. ఆ భూమి రాసిచ్చేస్తా..**

"ప్రత్యేక తెలంగాణ కోరుకున్న మర్రి చెన్నారెడ్డి వల్లే సినీ ఇండస్ట్రీ చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చింది. తెలుగు ప్రజలు 50 ఏళ్లు కలిసి ఉన్న రాజధాని.. హైదరాబాద్. తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా ఫర్వాలేదు. పాలకులు వేరు.. ప్రజలు వేరు.. పాలకులను తిట్టండి.. ప్రజలను కాదు. దేశంలో ఎన్నో ప్రాంతాల్లో తెలుగువారు ఉన్నారు. అక్కడకి ప్రజలు మన తెలుగు ప్రజల్ని పంపిస్తే మన పరిస్థితి ఏమిటి? నేను చెరువును ఆక్రమించుకున్నానని ఆరోపణలు చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి గారికి చెబుతున్నా.. ఒకవేళ నేను కబ్జా చేశానని నిరూపణ అయితే, స్వాధీనం చేసుకోండి.. రాసిచ్చేస్తా. కేసీఆర్ బీఆర్ఎస్ పెట్టి.. ఏపీకి వచ్చినప్పుడు స్వాగతించా. జనసేన మాజీ నేతలను బీఆర్ఎస్‌లోకి తీసుకున్నా స్వాగతించా. కేవలం 2వేల మందితో సభ పెట్టుకుంటామంటే అనుమతి ఇవ్వరా? విశ్లేషకులు ఇష్టానుసారం మాట్లాడినా మా అభిప్రాయం చెప్పకూడదా? ఇలాంటి విశ్లేషకుల వల్లే కమ్యూనిజం చచ్చిపోయింది"

**తెలంగాణలో పోటీ చేస్తాం.. నేనే తిరుగుతా!**

"ఇప్పటి వరకు నిర్ణయించుకోలేదు. కానీ, మీరు అంటున్నారు గనక చెబుతున్నా. తెలంగాణలో జనసేన ఉంటుంది. మేం ఇక్కడ పోటీ చేస్తాం. అవసరమైతే తెలంగాణలో నేనే తిరుగుతాను. మేమే తిరుగుతాం. ప్రతి సమస్య మీద మాట్లాడతాం. ప్రతి అన్యాయాన్నీ ఎదుర్కొంటాం. నా తెలంగాణ భారతదేశంలో అంతర్భాగం. మీరు బెదిరిస్తే భయపడం. తెలంగాణను వ్యతిరేకించిన వారే పదవుల్లో కూర్చొన్నారు. వ్యతిరేకించినవారే ఎమ్మెల్యేలు అయ్యారు" అని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు.

# చీలిక దిశగా మమత పార్టీ: బెంగాల్ మంత్రి వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

తిరుగుబాటు వర్గానికి టీఎంసీ ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ నాయకత్వం వహిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. తమ పార్టీని ఐప్యాక్ హైజాక్ చేసిందని, అది ఇక మమతా బెనర్జీ (మీఘిఝీఘ దీఘిఅవతీయవవ)ది కాదని ఈ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు. సుమారు 50 మంది ఎమ్మెల్యేలు మమత నాయకత్వం నుంచి బయటకు వచ్చి పార్టీ గుర్తును సొంతం చేసుకోవాలనుకుంటున్నారని పార్టీ జాతీయ ప్రతినిధి రిజుదత్తా అన్నారు. రితబ్రత బెనర్జీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత కావాలని కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు కోరుకుంటున్నారని చెప్పారు. శోభన్‌దేబ్ చటోపాధ్యాయ ఉండాలని మమత భావిస్తున్నారన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని రితబ్రత, సందీపన్ సాహాను టీఎంసీ బహిష్కరించింది. అలాగే రిజును సస్పెండ్ చేసింది.

నేను పోరాడుతా లేకపోతే..: మమత

ఇదిలా ఉంటే.. ఎన్నికల అనంతరం తమ పార్టీ నేతలపై జరుగుతోన్న దాడులకు వ్యతిరేకంగా మమత మంగళవారం కోల్‌కతాలో భారీ ధర్నా చేపట్టారు. "నేను పోరాడుతాను లేకపోతే చనిపోతాను. ఒక వేదిక ఏర్పాటు చేసుకోవడానికి కూడా మాకు అనుమతి ఇవ్వలేదు" అంటూ ఈ సందర్భంగా బెంగాల్‌లోని భాజపా ప్రభుత్వంపై దీదీ విమర్శలు గుప్పించారు. ఇటీవల ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై కూడా రాళ్లు, గుడ్లు విసిరి దాడి చేసిన సంగతి తెలిసిందే.

# యశ్వంత్‌పుర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు తృటిలో తప్పిన ప్రమాదం

మొదటిపేజీ తరువాయి

అనంతపురం జిల్లా గుత్తి రైల్వే స్టేషన్‌లో యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం తృటిలో తప్పింది. జాయింట్ కప్లింగ్ ఊడి ఎస్ 6, ఎస్ 7 బోగీలు రైలు నుంచి విడిపోయాయి. దీంతో అప్రమత్తమైన లోకోపైలట్.. ఆ రైలును నిలిపివేసి చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు.

యశ్వంత్‌పూర్ నుంచి బిహార్‌లోని కటిహార్‌కు వెళ్లే రైలు గుత్తి రైల్వేస్టేషన్‌లో ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంపైకి వస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వెనక బోగీలు విడిపోవడాన్ని గమనించిన లోకోపైలట్ ఆ బోగీలు ఇంజిన్‌ను ఢీకొట్టకుండా నెమ్మదిగా బ్రేక్ వేసుకుంటూ ముందుకు తీసుకెళ్లారు. దీంతో నెమ్మదిగా ఆ వెనక బోగీలు ఇంజిన్ వైపు భాగాన్ని ఆనుకోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. మరమ్మతులు గానీ, విడిభాగాలు మార్చడం గానీ అవసరం లేదని అధికారులు తెలిపారు. ప్లాట్‌ఫాంపై ఈ రెండు బోగీలకు లాక్ చేశారు. ప్రాసెస్ మళ్లీ చెక్ చేసుకున్న అనంతరం రైలు ముందుకు సాగింది. దీంతో దాదాపు అరగంట పాటు రైలు ఆలస్యమైంది.

# రాజకీయాలు అతీతంగా తెలంగాణ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి రాజకీయ పార్టీలకు అతీతంగా కృషి చేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. త్వరలోనే తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారిని గౌరవిస్తామని మాటిచ్చారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకొని రాష్ట్ర ప్రజల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదికను చదివి మంత్రి వినిపించారు. అలాగే, హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను మంత్రి ఎగురవేశారు. హుస్నాబాద్ అంబేద్కర్ సర్కిల్ దగ్గర జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ నంబర్ 3 ద్వారా తెలంగాణ ఏర్పాటైందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తె తెలంగాణ అనేది కేవలం ఒక భౌగోళిక ప్రాంతం కాదని, కోట్లాదిమంది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని చెప్పుకొచ్చారు. త్యాగాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ, నేడు అభివృద్ధి సంక్షేమానికి చిరునామాగా నిలిచిందని ఉద్ఘాటించారు. తెలంగాణను ప్రజాపాలన ప్రభుత్వంలో మరింత సమానత్వంతో, మరింత ప్రగతితో ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# సంక్షేమం నుంచి సంక్షోభంలోకి తెలంగాణ

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, బీఆర్ఎస్ నేతలు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు తెలంగాణ కళాకారులకు కేటీఆర్ సన్మానం చేశారు.

అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు అభివృద్ధి, సంక్షేమానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ ప్రస్తుతం సంక్షోభంలోకి నెట్టబడిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నో పాటలు రాశారని కేటీఆర్ గుర్తు చేశారు. ఉద్యమ ప్రస్థానంలో కేసీఆర్ అనేక పాత్రలు పోషించారని, తెలంగాణ సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అనే నినాదంతో ముందుకు సాగి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. కేసీఆర్ జీవిత గాథపై సినిమా తీయాలని ఒక దర్శకుడు తనను కలిసిన సందర్భాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆలోచిద్దామని కేసీఆర్ చెప్పారని, తెలంగాణ ఆవిర్భావం అనేది అన్ని ప్రతికూల పరిస్థితులను ఛేదించి సాధించిన చారిత్రక విజయమని ఆ దర్శకుడు అభిప్రాయపడ్డారని తెలిపారు. కేసీఆర్ అనే మూడు అక్షరాల ముందు 'ముఖ్యమంత్రి' అనే పదవి చాలా చిన్నదిగా కనిపిస్తుందని ఆయన వ్యాఖ్యానించినట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసిన కేటీఆర్.. 'పుష్కర తెలంగాణ ఇప్పుడు ముష్కరుల తెలంగాణగా మారిపోయింది. నిష్ఫల తెలంగాణగా మారిపోయింది' అని విమర్శించారు. తెలంగాణ సాధన కోసం పదవిని మాత్రమే కాదు.. అవసరమైతే ప్రాణత్యాగానికీ సిద్ధపడ్డ నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యతో బాధపడిన ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించి వేలాది కుటుంబాల కష్టాలను తీర్చిన నాయకుడు కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొందరు ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ పరిస్థితులపై స్పందిస్తూ.. 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే విజయం సాధించిందని, 2023 ఎన్నికల్లో కూడా ఒంటరిగానే పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందని ఆరోపిస్తూ, ప్రస్తుతం రాష్ట్రాన్ని వెనక్కి నెట్టే విధంగా పాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తూ.. గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలను దెబ్బతీస్తోందని ఆరోపించారు. 'వడ్డించిన విస్తరి లాంటి తెలంగాణను కుక్కలు చింపిన విస్తరిగా మార్చుతున్నారు' అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సంక్షేమం, అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రస్తుతం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ అన్నారు. అయితే ఈ పరిస్థితులు శాశ్వతం కాదని, 2028 డిసెంబర్‌లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ కోటి రత్నాలవీణ

మొదటిపేజీ తరువాయి

ఎలాంటి న్యాయపరమైన సమస్యలు లేకుండా, అత్యంత పారదర్శకంగా ఇప్పటివరకు 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా ఇంజినీరింగ్, పీసీబీ, అటవీశాఖ, టౌన్‌ప్లానింగ్, విద్యాశాఖల్లో ఖాళీలకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రకటించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, విద్యా రంగంలో భాగంగా ఇప్పటికే 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ క్లాసులు ప్రారంభించామన్నారు. ఈ ఏడాది నుంచి అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని, త్వరలోనే జూనియర్ కాలేజీల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అద్దె ఇళ్ల బాధలు, కష్టాల నుండి పేదలకు విముక్తి కలిగించేందుకు గత 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించగా, ఇందుకోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేశామని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఈసారి క్యూఆర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. కొత్త రేషన్‌కార్డులను కూడా పంపిణీ చేసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదన్న రేవంత్, ప్రభుత్వం అంటే నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వమన్న సీఎం, గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నామని స్పష్టం చేశారు. రైతులను వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని సీఎం ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల పంటలు చివరి గింజ వరకు కొనేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు రూ.11,300 కోట్లు జమ చేశామని తెలిపారు.మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు రేవంత్? రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకున్నారన్న ముఖ్యమంత్రి, 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. రెండున్నరేళ్లలో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించాం. రాష్ట్రంలో రైతుల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నాం. గత ప్రభుత్వం లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది. మరమ్మతులు చేయించే భారం ప్రభుత్వంపై పడింది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టాం. రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేశాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యా వ్యవస్థ మరి బలోపేతం కానుంది. పేదలను అద్దె బాధలనుంచి విముక్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

కాగా.. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ముందుగా అసెంబ్లీ సమీపంలోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు జాతీయ జెండా ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాత్రి వేళల్లో హైదరాబాద్‌లోని సచివాలయం, అసెంబ్లీ భవనాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తొలి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, రూ.22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. హనుమకొండలో అమరవీరుల స్థూపానికి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వద్ద నివాళి అర్పించి జెండాను ఆవిష్కరించారు. నల్గొండ క్లాక్ టవర్ కూడలి వద్ద అమరవీరుల స్థూపానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాళి అర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి పుష్పాలతో నివాళి అర్పించారు. అనంతరం పోలీసు పరేడ్ మైదానంలో జాతీయపతాకావిష్కరణ చేశారు. నల్గొండలోని కలెక్టరేట్?లో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. అమరవీరుల త్యాగ ఫలితమే మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. తెలంగాణ చరిత్ర గురించి మాట్లాడాలంటే నల్గొండ ప్రస్తావన లేకుండా ఒక్క పేజీ కూడా ముందుకు సాగదన్నారు. నల్గొండ కేవలం జిల్లా కాదని విప్లవాల పురిటి గడ్డ, అన్యాయంపై తిరగబడ్డ వీరుల అడ్డా అని వెంకట్?రెడ్డి చెప్పారు. నా భూమి జోలికొస్తే ఆ భూమిలోనే నీ గోరి కడతాం అని దొరల గుండెల్లో వణుకు పుట్టించిందన్నారు. నల్గొండ గడ్డ మన పిల్లలు లాఠీ దెబ్బలు తింటే, శ్రీకాంతాచారి తన ప్రాణాన్ని త్యాగం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేదని అన్నారు. తానేప్పుడూ పదవుల కోసం ఆశపడలేదని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్ష నెరవేరకపోతే ఈ పదవులు ఎందుకని నాడు మంత్రి పదవిని విసిరికొట్టి ఉద్యమంలోకి దిగిన చరిత్ర తనదన్నారు.

# అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జన సముద్రంన్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, జూన్ 2:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల స్ఫూర్తిని స్మరించుకుంటూ, రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతను చాటిచెప్పేలా ఈ కార్యక్రమం జరిగింది.

అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ముందుగా తెలంగాణ ఉద్యమ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి వేలాది మంది విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, రైతులు చేసిన త్యాగాలు మరువలేనివని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అమరవీరుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించిందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పట్టణ మౌలిక వసతుల విస్తరణ, విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు, విద్యుత్ రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకువచ్చాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధిని వేగవంతం చేస్తోందన్నారు.

అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా



ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా పట్టణంలో మూడు విద్యుత్ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ల ద్వారా విద్యుత్ అంతరాయాలు తగ్గి, గృహ, వాణిజ్య మరియు వ్యవసాయ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు భారీగా నిధులు కేటాయిస్తున్నట్లు వివరించారు.

అశ్వారావుపేట ప్రభుత్వ దవాఖానలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఆయన, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం మహాదానమని, ఒక వ్యక్తి చేసిన రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని చెప్పారు. సమాజ సేవలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. సమాజంలో సేవాభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు నిరంతరం రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు సహాయం అందించవచ్చని సూచించారు.

అనంతరం అశ్వారావుపేటలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న 100 పడకల నూతన ఆసుపత్రి భవనాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరిశీలించారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వార్డులు, అత్యాధునిక వైద్య పరికరాలు, రోగులకు అందించనున్న సేవలు, వైద్య సిబ్బంది అవసరాలు, మౌలిక సదుపాయాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రి ప్రారంభం అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్మాణ పనుల నాణ్యత, మిగిలి ఉన్న పనుల పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే, ప్రజలకు ఉపయోగపడే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య సేవలను మరింత బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత, వృద్ధులు, కార్మికులు తదితర అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ తెలంగాణ ప్రగతిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, జూపల్లి ప్రమోద్. రేమల్ల కేదార్నాథ్.మున్సిపల్ కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ. తుమ్మ రాంబాబు.ఆత్మ కమిటీ చైర్మన్, సహకార సంఘం అధ్యక్షుడు, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# దెందుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

- జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు గారు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న పీ ఏ సీ ఎస్ చైర్మన్ కోట వెంకటకృష్ణ గారు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 02,**

దెందుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి

గ్రామ సర్పంచ్ ప్రసంగిస్తూ తెలంగాణ ఏర్పాటు తెలంగాణ ఉద్యమ విజయానికి ప్రతీక అనీ, ఇది



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ అధికారికంగా విడిపోవడాన్ని స్మరించుకుంటుందని ,2014 జూన్ 2న, తెలంగాణ ప్రజల ఆశలను నెరవేరుస్తూ, 57 ఏళ్ల ఉద్యమం ముగిసింది అన్నారు ఈ ఉద్యమం ఆ ప్రాంత ప్రజలకు ప్రత్యేక గుర్తింపును అందించడమే కాకుండా, భారతదేశ పటంలో కూడా మార్పును తీసుకువచ్చిందనీ, ప్రస్తుతం ఆ పటంలో రాష్ట్ర సరిహద్దులు స్పష్టంగా కనిపిస్తున్నాయి అని అన్నారు.ప్రతి సంవత్సరం రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు అధికార ముఖ్యమంత్రి వర్యులు మరియు డిప్యూటీ సీఎం మంత్రుల బృందం పెద్ద ఎత్తున ప్రభుత్వ అన్ని కార్యాలయాల్లో సంబురాలు చేస్తున్నట్లు గుర్తు చేశారు పంచాయతీ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కోట వెంకటకృష్ణ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడకముందు తెలంగాణ నీళ్లు నిధులు నియామకాల విషయం లో ఎంతో అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి లో ముందున్నదని వివరించారుతెలంగాణ ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీజీ పాత్ర కూడా ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో జడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్లు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు

# అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

- ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**జనసముద్రంన్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి జూన్ 2**

తెలంగాణ తల్లికి పూలమాలవేసి జాతీయ జెండా ఆవిష్కరించిన చల్మెడ

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో అమరులు వారి ప్రాణ త్యాగాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసి కెసిఆర్ సారథ్యంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం జూన్ 2న అవతరించి తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు ఈ సందర్భంగా

వేములవాడ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి తెలంగాణ చౌక్ లో బీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు ఆవిష్కరించి అనంతరం పార్టీ నేతలతో



కలిసి ప్రతిజ్ఞ చేశారు తెలంగాణ అమరవీరుల త్యాగాలను కొనియాడారు అంతకముందు తెలంగాణ తల్లికి విగ్రహానికి పూలమాల వేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందన్నారు కొట్లాడి సాధించుకున్న తెలంగాణని అభివృద్ధి చేయాలని పదేళ్లలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రగంగా కేసీఆర్ నిలిపారని అన్నారు రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఆర్థిక పరిస్థితి తిరోగమనం బాట పట్టిందన్నారు ఆంధ్రపాలకులు మళ్లీ నీళ్ల దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏం జరుగుతుందో ప్రజలు ఆలోచించాలని కోరారు పోరాటాల ద్వారా తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకునే పరిస్థితి తిరిగి ఏర్పడిందన్నారు మళ్లీ తెలంగాణలో ఆంధ్ర పాలకులు పావులు కదుపుతున్నారని రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తున్నారన్నారు రేవంత్ సర్కార్ పాలనలో రైతులు అరిగోసాలు పడుతున్నారని కొట్లాడి సాధించుకున్న తెలంగాణను ఆంధ్ర పాలకుల చేతిలో పెట్టేందుకు రేవంత్ సర్కార్ కుట్రజేస్తుందన్నారు వారి వెంట పట్టణ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ కల సాకారం చేసిన నాయకత్వానికి కృతజ్ఞతగా పాలాభిషేకం.. మల్కాజిగిరిలో ఘన ఆవిర్భావ వేడుకలు

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా 02 జూన్ (జన సముద్రం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు బీ-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు.

అనంతరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక నిర్ణయం తీసుకున్న సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి ఆమె సేవలను కొనియాడారు. తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిన నాయకత్వానికి



ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు గుండా నిరంజన్, రాందాస్, సంతోష్ ముదిరాజ్, చంద్రకాంత్, కార్తిక్, శ్రీనివాస్, అరుణ్, పార్థసారధి, కుమార్, గణేశ్ తదితరులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. వారి ఉద్యమ సేవలను గుర్తుచేసుకుంటూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, బి.కె. శ్రీనివాస్, జీఎన్వీ సతీష్ కుమార్, సిరిగిరి నర్సింగ్ రావు, ఎస్.ఆర్. ప్రసాద్, జీడీ సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, సత్యమూర్తి, వైనాల ప్రవీణ్, సయ్యద్ యూసుఫ్ బాయ్, పిట్టల నాగరాజు, శ్రీకాంత్ ముదిరాజ్‌తో పాటు పలువురు నాయకులు, మహిళా కార్యకర్తలు, యువజన ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# మాదిగయువకులు ఎస్సీ వర్గీకరణ .ఫలాలను సద్వినియోగంచేసుకోవాలి

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 2**

ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి పుట్ట రవి మాదిగ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి అధ్యక్షత కానాపురం లక్ష్మణ్ మాదిగ ఆధ్వర్యంలోనిర్వహించడం జరిగిందిఈ సమావేశానికి ముఖ్య అతిథి జిల్లా ఇన్చార్జి పుట్టా రవి మాదిగ గారు మాట్లాడుతూగౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకుమాట్లాడుతూ గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్ ను మరియు అనుబంధ సంఘాల నూతన కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారుఎస్సీ వర్గీకరణ ద్వారా లభించే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు మాదిగ సమాజంలో ఉన్న యువకులు విద్య ఉద్యోగులపై విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరం అన్నారు ఈ దశగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని సూచించారుఅలాగే రాబోయే జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం ప్రతి మాదిగ పల్లెలో ఘనంగా నిర్వహించాలని ప్రతి గ్రామములో ఎమ్మార్పీఎస్ జెండాలుఎగురవేయాలని తెలిపారు ఇంకా గ్రామ కమిటీలు జెండా దిమ్మెలు లేని గ్రామాలలో నూతనంగానూతన గద్దెలు నిర్మించి పండగ వాతావరణం లాగా జూలై 7 నాడు ఎంఆర్పిఎస్దినోత్సవం ఘనంగా జరపాలని తెలియజేయడం జరుగుతుంది ఈ నలభై రోజులు పాటు ప్రత్యేక కార్యక్రమంగా ఎమ్మార్పీఎస్ జెండా దగ్గర నిర్మాణం అట్లాగే మాదిగ విద్యార్థిని విద్యార్థులకుగో



టు విలేజి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాంఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ వేములవాడ నియోజవర్గం ఇంచార్జ్ ఆవునూరు ప్రభాకర్ మాదిగవికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ షర్మిల శోభ రాణి మాదిగఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగతంగళ్ళపల్లి మండల ఇన్చార్జి సావన పెల్లి బాలయ్య మాదిగముస్తాబాద్ మండల ఇన్చార్జి కొమ్మెట రాజు మాదిగబోయిన్పల్లి మండల ఇన్చార్జి కొంకటి రమేష్ మాదిగలచందుర్తి మండల ఇన్చార్జి తర్రే శంకరయ్య మాదిగవీర్నపల్లి మండలం ఇన్చార్జి గదరాశి భగవంతశీ మాదిగరుద్రంగి మండల ఇన్చార్జి దయ్యాల నారాయణ మాదిగ ఆవు నూరి లచ్చన్న మాదిగ మునిగే శంకర్ మాదిగ శిరీష మాదిగ మల్లారం రాజయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు

ఇట్లు
ఖానాపురం లక్ష్మణ్ మాదిగ
ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు
సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భవదినోత్సవం వేడుకలు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 02,**

మధిర నియోజకవర్గం తెలుగుదేశపార్టీ కార్యాయంలో ఉదయం 8:30 గంటలకు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి రాష్ట్ర విభజనకోసం పోరాడిన ప్రొఫెసర్ జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి,జాతీయ జెండాను ఆవిష్కరించి,జాతీయ గీతం జయ జయహే మన తెలంగాణ గీతాలాపన చేశారు.

అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి,అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి నారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి

మల్లాదిహనుమంతరావు,మార్నిడి పుల్లారావు,బోడెపూడి రేవతి,ములకలపల్లి వినయ్ కుమార్,మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలంగాణరాష్ట్ర ఏర్పాటుకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు గారు మద్దతు లేఖ ఇచ్చారన్నారు. ప్రాంతాలుగా విడిపోయిన తెలుగువారమంతా ఒక్కటే, మనగౌరవన్ని కాపాడుకుం దామన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీ అని,పార్టీపుట్టిందే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదులో జాతీయ పార్టీలు ఏ రాష్ట్రంలో అయినా పోటీచేసే హక్కువుందని తెలిపారు .

కాంగ్రెస్ పార్టీ ప్రతీతిష్ట ఆత్మ కంగా తీసుకున్న గృహలక్ష్మి పథకాన్ని వేలైంత త్వరగా అమలు అమలుచెయ్యాలని



కోరారు.

ఈ కార్యక్రమంలోపట్టణ కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు గద్దల ప్రకాశరావు, పాశం రామనాథం ,వీరవల్లి కోటేశ్వరావు, మన్నేపల్లి రత్నకుమారి,కోనేరు రాణి,గద్దం మల్లిఖార్జున అనుమోలు సతీష్,వేల్పుల కొండ,గద్దల నరసింహారావు, కేశవపట్నం రామయ్య, చెన్నంస్వామి, కృష్ణమూర్తి,పోతినేని కోటేశ్వరావు, ఈదర వెంకటేశ్వరావు, వట్టికొండ మోహన రావు, సిరపంగి ఆశీర్వాదం,గార్లు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా కే. అజయ్ కుమార్: కొత్తగూడెం లీగల్ :



కొట్టి అజయ్ కుమార్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

కొత్తగూడెం మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు కు సాధారణ బదిలీలలో భాగంగా కొట్టే అజయ్ కుమార్ కొత్తగూడెం లో మంగళవారం అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో వీరు బెల్లంపల్లి నుండి బదిలీపై వచ్చారు. కొత్తగూడెం మొదటి, రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్



నర్సింగోజు అనిల్ కుమార్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్

మేజిస్ట్రేట్ కోర్టులకు నర్సింగోజు అనిల్ కుమార్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా బాధ్యతలు స్వీకరించిన విషయం పాఠకులకు విదితమే.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**జనసముద్రం న్యూస్ జూన్ 2 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మరియు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు...



ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగాలను ఎమ్మెల్యే గారు గుర్తుకు చేశారు. తెలంగాణ అమర వీరుల ఆశయాలు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలనను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జన సముద్రం న్యూస్ , జూన్ 2.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలశీ, ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ వద్ద గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోడిశాల రామనాధం జాతీయ జెండాను ఎగురవేసి రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ ని, తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఇచ్చిన, తెచ్చిన పార్టీ



కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు.

అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సంక్షేమం మరియు అభివృద్ధిని సమపాళ్లలో అమలు చేస్తూ రాష్ట్రాన్ని పురోగతి పథంలో నడిపిస్తుందని,సంక్షేమ పథకాల అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ రమేష్, పినపాక మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాసరావు, ఎస్ టి సెల్ అధ్యక్షులు యాలం బుచ్చిబాబు,పినపాక మాజీ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, స్వతంత్ర రెడ్డి, కంది విజయ్, పేరం వెంకటేశ్వర్లు, సర్పంచులు అరికెల అలివేలు, తోలెం స్వప్న, ఉపసర్పంచులు , దాట్ల రాజేష్, నిట్ట శిరీష, బోడ తిరుపతి, కొమరం ధనలక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరానగర్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

- **గ్రామ సర్పంచ్ అంబాల రాజ్‌కుమార్ జాతీయ పతాకావిష్కరణ**

**ఎల్కతుర్తి, జూన్ 2 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఇందిరానగర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ అంబాల రాజ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామ ప్రజలకు స్వీట్లు, పండ్లు



పంపిణీ చేయడంతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బందికి సేఫ్టీ కిట్లు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరులను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గబ్బేటి స్వామి, ఉప సర్పంచ్ కోరే లావణ్య, వార్డు సభ్యులు కదారి సుధాకర్, నక్క రాకేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అంబాల రమేష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కదారి రాజారాం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉపాధ్యాయుడు తిరుపతి రెడ్డి, అంగన్వాడీ టీచర్ ఎడ్ల రజిత, ఆశా వర్కర్ కదారి మాధవి, గ్రామ సి.ఏ తాడూరి సుమలత, అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు సందల నరేష్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కదారి మురళి, మిట్టపల్లి స్వామి, నరిగె రవీందర్, కోరే రవి, సాతూరి ఐలయ్య, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తికి గుర్తింపు...గాదె నరేందర్‌రెడ్డికి ఘన సన్మానం

- **బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గాదె నరేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించిన నాయకులు**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్:-తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ ముఖ్య అతిథిగా



హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో గాదె నరేందర్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీగా,మూడుసార్లు రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన ఆయన తెలంగాణ సాధన కోసం అంకితభావంతో పనిచేశారని అన్నారు. ఉద్యమ సమయంలో ఎన్నో ఇబ్బందులు,కేసులను ఎదుర్కొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడిగా జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గాదె నరేందర్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి,పైళ్ల శేఖర్‌రెడ్డి,భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు,పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్‌తో పాటు ఉద్యమ నాయకులు,పార్టీ శ్రేణులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా పార్టీ కార్యాలయ ఆవరణలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న పలువురు



ఉద్యమకారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే,భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి,మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ



ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- **1969 తెలంగాణ తొలి తరం**
- **ఉద్యమకారులు మధిర శాఖ.**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 02,**





తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తొలి తరం ఉద్యమకారులను గుర్తించడంలో జరుగుతున్న ఆలస్యానికి, అప్పటి ఉద్యమకారుల్లో కొందరు చనిపోయారు, మరికొందరు వయసు పైబడి అస్వస్తులై మంచానబడి ఇబ్బంది పడుతున్నారు. బ్రతికి ఉన్న ఉద్యమకారులు, కాంగ్రెస్ ప్రభుత్వం వారు హామీ ఇచ్చిన వరాల కోసం ఎదురుచూస్తున్నారు. ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చి వారికి న్యాయం చేయాలని తొలి తరం ఉద్యమకారులు మధిర సంఘం అధ్యక్షులు, పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, సెక్రెటరీ బాబురావు మరియు మలితరం ఉద్యమకారులు ఎర్రుపాలెం మండలం అధ్యక్షులు కర్నాటి శ్రీనివాస్ రెడ్డి,సెక్రటరీ నరాల శంకర్ రెడ్డి గార్లు మధిర తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది ఉద్యమాల ఖిల్లా, ఖమ్మం జిల్లా నుండి అన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ సమావేశంలో పాల్గొన్న తొలి తరం మధిర ఉద్యమకారులు, మువ్వా వెంకయ్య బాబు,రమావత్ బాబురావు, వెల్లంకి రాజేంద్రప్రసాద్, బాహటం సుబ్బరాజు, మాధవరపు నాగేశ్వరరావు, ఎలగందుల రాధాకృష్ణ, అవధానుల భాస్కర శాస్త్రి, కప్పగంతుల పట్టాభిరామ శర్మ, దోసపాటి సోమేశ్వరరావు, మల్లీడి పురుషోత్తం, చుంచు వెంకటేశ్వరరావు, కుందా వెంకటనారాయణ, కంభంపాటి వెంకటేశ్వర స్వామి, కె.ఎల్. బసవేశ్వర రావు లు పాల్గొన్నారు

## రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.

**జన సముద్రం న్యూస్ జూన్02బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

రాష్ట్రంలో పీక్ విద్యుత్ డిమాండ్ 18,542 మెగావాట్లకు చేరినా, ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూ.246 కోట్లతో సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లు, మధిరలో అండర్‌గ్రౌండ్ కేబులింగ్ పనులు చేపట్టినట్లు వెల్లడించారు.




2030 నాటికి 20 వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.15 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025ను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేయడంతో పాటు రైతుల పొలాల్లో సోలార్ ప్లాంట్లను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. బోనకల్ సహా పలు ప్రాంతాలను సోలార్ స్వయం సమృద్ధ గ్రామాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రూ.1380 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా 81 మోడల్ సోలార్ గ్రామాలను ఏర్పాటు చేస్తూ ఇళ్లకు, వ్యవసాయానికి సోలార్ విద్యుత్ అందిస్తున్నామని, సుస్థిర ఇంధన వనరుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు : జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ బోడ రమేష్.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 2.**

పినపాక మండలం, ఏడుళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ బోడ రమేష్ పాల్గొని మాట్లాడుతూ త్యాగాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ రాష్ట్రం, నేడు ప్రజా పాలన, సామాజిక న్యాయం, సంక్షేమం, అభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వ నాయకత్వంలో ముందుకు సాగుతోంది అన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాలను సాకారం చేస్తూ, రైతులు, మహిళలు, యువత, కార్మికులు, పేద, మధ్యతరగతి కుటుంబాల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని,ప్రజలకు ఇచ్చిన హామీలను



అమలు చేస్తూ, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అన్నారు .సమాన అవకాశాలు, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమమే మా ధ్యేయమని , తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉపసర్పంచ్ లు,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంతోమంది త్యాగధనుల పోరాట ఫలితంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం

**---సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్**



**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ఎంతో మంది త్యాగధనుల పోరాట ఫలితంగా సిద్ధించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం,నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం మనందరికీ గర్వకారణమని,రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చేపడుతున్న పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికీ అందేలా చూడటమే మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు మరియు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎ వన్ (దొడ్ల) ట్రేడర్స్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలు.

**జన సముద్రం న్యూస్ జూన్ 2 జిల్లా స్టాపర్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భద్రాచలం పట్టణంలోని ఎవన్ (దొడ్ల) ట్రేడర్స్ వ్యాపార సంస్థలో తెలంగాణ ఆవిర్భావ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు నివాళులు




సమర్పిస్తూ అమరవీరులకు జోహార్లు సమర్పించారు. వినియోగదారులకు, ఐస్ క్రీమ్స్, కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. కే .అలీ పాషా, ఆర్. కె. రామా వజ్జల, అక్బర్, మస్తాన్, బాజీ, చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**--జాతీయ జెండా ఆవిష్కరించిన బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సదానందం గౌడ్**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



బీబీనగర్ మండల కేంద్రంలోని పోచంపల్లి చౌరస్తా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి బీబీనగర్ మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజమూరు ప్రభాకర్,రాష్ట్ర నాయకులు కోలాన్ లక్ష్మారెడ్డి,బీబీనగర్ మండల ప్రధాన కార్యదర్శిలు కాసుల శ్రీకాంత్ గౌడ్,గూడూరు శ్రీనివాస్ రెడ్డి,సురకంటి హరిప్రసాద్ రెడ్డి,బుత్ అధ్యక్షులు వార్డ్ మెంబర్ ఎలసాని శ్రీకాంత్ యాదవ్,బర్మా గణేష్,సోషల్ మీడియా మండల్ కన్వీనర్ నకిర్తి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలోవైభవంగా రాష్ట్ర ఆవిర్భావ సంబురాలులి

**●భద్రాచలంలో ఈసారి బిఆర్ఎస్ జెండా రెపరెపలు : రావులపల్లి**
**●కెసిఆర్ సారే మళ్ళీ రావాలి : మానే**

**జన సముద్రం న్యూస్ జూన్ 2 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భద్రాచలంలో మంగళవారం జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకలు గులాబీ దళం ప్రదర్శించిన భారీ శక్తికి అద్దం పట్టాయి.
ఉద్యమ పురిటిగడ్డపై రెపరెపలాడిన గులాబీ జెండా, తెలంగాణ పోరాట పటిమను మరోసారి చాటిచెప్పింది.
నిప్పులు చెరిగే నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించగా, భద్రాద్రి వీధులన్నీ గులాబీమయంగా మారాయి.
రాష్ట్ర సాధనలో బిఆర్ఎస్ చూపిన తెగువను స్మరించుకుంటూ, నాయకులు కార్యకర్తలలో నూతనోత్సాహాన్ని నింపారు.
ప్రతి అడుగులోనూ పోరాట వారసత్వాన్ని మోస్తున్న గులాబీ శ్రేణులు, తమ పట్టు ఏమాత్రం తగ్గలేదని స్పష్టం చేశారు.
అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటామని నాయకులు పదునైన శపథం చేశారు.
అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన నిలిచే ఏకైక శక్తి బిఆర్ఎస్ అని ఈ వేడుకలు నిరూపించాయి.




కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే, రాబోయే రాజకీయ పోరాటాలకు ఇక్కడే పునాది పడిందని అర్థమవుతోందని నేతలు తెలిపారు
నేటి ఈ సంబరాలు ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేలా, బిఆర్ఎస్ సత్తాను చాటిచెప్పాయన్నారు.
ఉద్యమ కసి.. నాయకత్వం పట్ల నిబద్ధతతో భద్రాచలంలో బిఆర్ఎస్ శ్రేణులు సరికొత్త రికార్డు సృష్టిం చ బోతోందని కార్యకర్తలు తెలిపారు.
భద్రాచలం పట్టణంలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద జాతీయ పతాకాన్ని బిఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్ ఆవిష్కరించారు. అమరవీరుల స్తూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో... ఉద్యమ నేత, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మానే. రామకృష్ణ,రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జ్ రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ... భద్రాచలంలో ఈసారి గులాబీ జెండా ఎగరట0 ఖాయమని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు తిప్పన సిద్ధులు, మండల పార్టీ నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, ఆకోజు సునీల్ కుమార్, కొల్లం జయకు ప్రేమ్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, ఏడవ వార్డు సభ్యులు కావూరు గోపి, ఉడత రమేష్,గోసుల శ్రీనివాస్, కావూరి సీతా మహాలక్ష్మి, పూజల లక్ష్మి, మాజీ నియోజకవర్గ ఇన్చార్జి బీరబోయిన వెంకట నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు,

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 02,**



దెందుకూరు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ కోట వెంకటకృష్ణ గారి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి
ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు ఈ కార్యక్రమంలో దెందుకూరు గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ ప్రాముఖ్యతను ప్రజలకు రైతులకు తెలియజేశారు పీ ఏ సీ ఎస్ చైర్మన్ కోట వెంకటకృష్ణ గారితో పాటు సొసైటీ డైరెక్టర్లు గ్రామ పెద్దలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**●కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం: పిట్టల మహేందర్**

**ఎల్కతుర్తి, జూన్ 2 (జనసముద్రం):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్కతుర్తి మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు.అనంతరం ఎల్కతుర్తి బస్టాండ్ కూడలిలో జరిగిన కార్యక్రమంలో పిట్టల మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. మలిదశ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి ఉద్యమాలు, నిరాహార దీక్షల



ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు.ఉద్యమంలో ఎందరో అమరులయ్యారని, అనేక మంది కేసులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేసీఆర్ రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మాజీ మండల అధ్యక్షుడు యేల్తూరి స్వామి, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కడారి రాజు, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోడిశాల వినయ్ కుమార్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు గుండేటి సతీష్ నేత, మండల యూత్ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సాతూరి శంకర్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు మదార్, సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి, మదన్మోహన్ రావు, పిడిశెట్టి రాజు, వేముల సమ్మయ్య, సాంబమూర్తి గౌడ్, సాతూరి చంద్రమౌళి, అల్లకొండ రాజు, మొగిలి బొల్లా శీను, హింగే భాస్కర్, శ్రీనివాస్ రాజు, యూత్ నాయకులు వంచనగిరి స్వామి, సంతోష్, పాటి భగవాన్ గౌడ్, రమేష్, మహిళా నాయకులు గుగులోతు కమలబాయి, భాగ్య, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అంకితభావానికి సీఐ వెంకటేశ్వర్లుకు సేవా పతకం.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 2.**




నక్సల్స్ ప్రభావిత ప్రాంతమైన ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తూ అంకితభావం, క్రమశిక్షణతో సేవలందించిన సీఐ వెంకటేశ్వర్లుకు ప్రభుత్వం సేవా పతకం ప్రదానం చేసింది.పోలీస్ శాఖలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజా భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో విశేష కృషి చేసిన సి ఐ వెంకటేశ్వర్లు, ముఖ్యంగా నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో సవాళ్లను ఎదుర్కొంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక సేవా పతకంతో సత్కరించింది.ఈ సందర్భంగా సహచర పోలీసు అధికారులు, సిబ్బంది సీఐ వెంకటేశ్వర్లును అభినందించారు. విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తే ప్రభుత్వ గుర్తింపు తప్పకుండా లభిస్తుందని పేర్కొన్నారు.ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతానని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# తాజ్‌పూర్ లో 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**●గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమరవీరులకు ఘన నివాళులు**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్రం ఎందరో అమరవీరుల త్యాగాలు,ప్రజల ఆకాంక్షలు మరియు సుదీర్ఘ పోరాట ఫలితంగా ఏర్పడిందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం బతుకమ్మ వంటి సాంప్రదాయ పండుగలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని,తెలంగాణ యాసకు ప్రత్యేక గౌరవం దక్కిందని తెలిపారు.అదేవిధంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించి రాష్ట్ర సాధనకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర జాతిపిత కేసీఆర్ సేవలను ఈ సందర్భంగా స్మరించారు.దాదాపు ఆరు దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలు కలలుగన్న ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు.తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేశారని,"కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో" అనే నినాదంతో ఉద్యమాన్ని ముందుకు నడిపించి తెలంగాణ రాష్ట్ర సాధనకు మార్గం సుగమం చేశారని




తెలిపారు.తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరవకూడదని, భవిష్యత్ తరాలకు వారి పోరాట స్ఫూర్తిని తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.గ్రామ అభివృద్ధి,ముఖ్యంగా విద్యా రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆయన తెలిపారు.తమ సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో గతంలో 54 మంది మాత్రమే ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 87 మందికి చేరడం ఆనందంగా ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య,మౌలిక వసతులు,నాణ్యమైన బోధన అందుబాటులో ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దామని,మరింత విస్తృత స్థాయిలో అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉన్నప్పటికీ స్థలాభావం కారణంగా ప్రస్తుతం ఉన్న భవనాన్నే అన్ని హంగులతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి ఆదర్శ విద్యా సంస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు.అదేవిధంగా తాజ్‌పూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని,అందరూ కలిసి పనిచేస్తే గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్లవచ్చని అన్నారు.ఈ సందర్భంగా గ్రామ




పంచాయతీ సిబ్బంది ఆరోగ్య భద్రత రీత్యా వారికి శానిటైజర్ లు,మాస్కులు,గ్లౌస్ లు,మాస్కులు,సబ్బులు తదితర వస్తువులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త డా.ర్యాకల శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు,ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ,వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ,ఎస్‌కే గాలిబ్ యాకుబ్,బొమ్మరపు రామకృష్ణ,బొమ్మరపు లక్ష్మీ బాలరాజు,బిట్కూరి మహేష్,వరిగంటి మానస నాగరాజు,ఎస్‌కే హైమద్,పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు వరిగంటి రమేష్,వరిగంటి వేణు,రాంపల్లి నాగరాజు,విద్యార్థులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాలివాన బీభత్సంతో చెట్టు కూలి రెండు ట్రాక్టర్లు ధ్వంసం.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 2.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం, రేగుళ్ల గ్రామంలో మంగళవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులతో కూడిన వర్షానికి భారీ మామిడి చెట్టు కూకటివేళ్లతో సహా విరిగిపడింది. చెట్టు కింద గోగు రమేష్‌కు చెందిన మహీంద్రా ట్రాక్టర్,చప్పిడి ప్రశాంత్‌కు చెందిన ట్రాక్టర్ కూడా చెట్టు కొమ్మల కింద చిక్కుకుంది. ఈ ఘటనలో రెండు ట్రాక్టర్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి.
ఘటన జరిగిన సమయంలో ట్రాక్టర్ల వద్ద ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు విరిగిన చెట్టు కొమ్మలను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారు.
ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు పడి నష్టం జరుగుతోంది. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి, నష్టపోయిన రైతులకు ప్రకృతి వైపరీత్యాల కింద పరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిణిగా డి వసంతి బాధ్యతల స్వీకరణ

**జనసముద్రం న్యూస్ జూన్: 02 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**






ఉబ్బనపల్లి ప్రసాద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిణి (డి ఇ ఓ)గా డి వాసంతి మంగళవారం 02-06-2026 బాధ్యతలు స్వీకరించారు నూతనంగా విధులలో చేరిన జిల్లా విద్యా శాఖాధికారిణి వాసంతి జిల్లా విద్యాశాఖా కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ ఎ డి శంభు ప్రసాద్ కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా జిల్లా కలెక్టర్ కి మొక్కను అందజేశారుజిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి విద్యార్థుల విద్యా ఫలితాల పెంపు ప్రభుత్వ విద్యా కార్యక్రమాల సమర్ధవంతమైన అమలుకు ప్రత్యేక కృషి చేస్తానని శ్రీమతి డి వాసంతి తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది,

**●రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాలరావు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 2, 2026: తెలంగాణ**



రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాలరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య లతో కలిసి మంచిర్యాల పట్టణంలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య లతో కలిసి హాజరై హాజరై పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూల సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ప్రగతి సందేశాన్ని అందించారు. ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తుందని, రైతులు, మహిళల సంక్షేమాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్య, వైద్య రంగాల బలోపేతానికి కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యం కొరకు సకల సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు మంజూరైన మోటారు సైకిళ్ళు, ల్యాప్ టాప్ లు, వీల్ చైర్లు ఇతరత్ర అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన గీతాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాధనకు కట్టుబడి పనిచేద్దాం : ఉద్యమకారులు ప్రతిజ్ఞ

**మల్కాజ్‌గిరి 02 జూన్ (జన సముద్రం న్యూస్):**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్కాజ్గిరి నియోజకవర్గంలోని మిర్జాలగూడ చౌరస్తాలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. బిక్షపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బద్దం పరశురాం రెడ్డి జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం జరిగిన ఉద్యమాన్ని స్మరించుకున్నారు. ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల సేవలను కొనియాడుతూ వారికి ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సాధన అనేది కోట్లాది ప్రజల ఆకాంక్షల ఫలితమని, అమరవీరుల త్యాగాల వల్లే ప్రత్యేక రాష్ట్రం సాకారమైందని అన్నారు. రాష్ట్ర ప్రగతి, సంక్షేమం మరియు అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.
అనంతరం నాయకులు, ఉద్యమకారులు తెలంగాణ గీతాలను ఆలపిస్తూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమం దేశభక్తి, తెలంగాణ ఆత్మగౌరవ భావాలతో విజయవంతంగా ముగిసింది.

# గ్రామ, వార్డు సభలు సమర్ధవంతంగా నిర్వహించాలి,

**●తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 2, 2026:**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలు, మున్సిపల్ కార్పొరేషన్లు/ మున్సిపాలిటీలలో డివిజన్/వార్డు సభలు సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర డిజిపి సివి ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సభల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామపంచాయతీలలో, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీలలో డివిజన్/వార్డులలో నిర్వహించనున్న సభలకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. సభలలో కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించాలని, పర్యావరణ పరిరక్షణపై చర్చించాలని,



యాసంగి వరి ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలు వేగవంతం చేయాలని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువులు అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. సభలలో మహిళల రక్షణ, మాదకద్రవ్యాల నివారణ, రహదారి భద్రతపై వివరించాలని తెలిపారు. వచ్చే వర్షాకాలంలో గ్రామాలలో పారిశుధ్యం, మురుగు కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు, భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తరలించాలని తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను సిద్ధం చేసుకోవాలని, రాష్ట్ర, కేంద్ర ప్రకృతి విపత్తుల ప్రతిస్పందన బృందాలను, రెస్క్యూ బృందాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.
జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామపంచాయతీలు, 1 మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సభలు నిర్వహణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వచ్చే



ఖరీఫ్ సీజన్ కు రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రతి రోజు పారిశుధ్య పనుల నిర్వహణపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. 4 రోజుల పాటు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామసభలు, డివిజన్/వార్డు సభలు అధికారుల సమన్వయంతో నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్, ముఖ్య ప్రణాళిక శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తక్షణమే సీఎంఆర్ రైస్ ను కొనుగోలు చేయాలి





**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామం వద్ద గల పూసల గోడౌన్ ను గౌరవ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించారు.గోడౌన్ కు సంబంధించి వివరాలను పర్యవేక్షకులను అడిగి తెలుసుకున్నారు.గోడౌన్ లలో మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ సారి ధాన్యం ఉత్పత్తి ఎక్కువ అయ్యిందని,గత రెండు పంటలకు సంబంధించి సి ఎం ఆర్ రైస్ కేంద్ర ప్రభుత్వం సేకరించలేదని,ఆ ధాన్యం మిల్లులో నిల్వ ఉంచటంతో ప్రస్తుత పంట ను నిల్వ చేయలేని పరిస్థితి నెలకొందని అన్నారు.ధాన్యం కొనుగోలు నెమ్మదించింది అంటే రైస్ మిల్లుల్లో స్థలం లేదని,తక్షణమే సిఎంఆర్ రైస్ ను తక్షణమే కొనుగోలు చెయ్యాలని కేంద్రాన్ని కుంభం అనిల్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.పూసల గోడౌన్ లో మూడు కంపార్ట్మెంట్ ఖాళీ గా ఉన్నాయని,యాజమాన్యంతో మాట్లాడి ధాన్యంను ఈ గౌడౌన్లలో నిల్వ చేయటానికి నిర్ణయించామని అన్నారు.ఇక్కడ సుమారు లక్షన్నర ధాన్యం బస్తాలు నిల్వ చేయవచ్చని అన్నారు.తిరుమలగిరిలో మరో గోడౌన్ లో ఆరు లక్షల ధాన్యం నిల్వ చేయనున్నట్లు తెలిపారు.కోదాడలో కొత్త గోడౌన్ లో 3 లక్షల ధాన్యం బస్తాలు నిల్వ చేయనున్నట్లు తెలిపారు.మొత్తంగా ఆరు నుంచి ఏడు లక్షల ధాన్యం బస్తాలను మిల్లులో నుంచి సి ఎం ఆర్ ధాన్యం ను నిలువ చేయనున్నట్లు,ప్రస్తుత పంటను కొనుగోలు చేసి మిల్లులో నిల్వ చేసే లా ప్రణాళికలు రూపొందిస్తు న్నట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వివరించారు.

# ఎమ్మెల్యే పాయంను మర్యాదపూర్వకంగా కలిసిన అటవీ శాఖ అధికారులు.

**జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 :**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను అటవీ శాఖ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సత్తుపల్లి నుంచి ఎడుల్ల బయ్యారం రేంజ్‌కు బదిలీపై వచ్చిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి. స్నేహలత, టీ. వెంకటేశ్వర్లు , డిఆర్ఓ జి. శశిరేఖ , ఎఫ్ బి ఓ సాంబ (ఆఫీస్ అసిస్టెంట్), ఎడుల్ల బయ్యారం అటవీ శాఖ సిబ్బంది ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.నూతనంగా ఎడుల్ల బయ్యారం పరిధిలో బాధ్యతలు చేపట్టిన పి. స్నేహలతకి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు



తెలియజేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అటవీ శాఖ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ప్రాముఖ్యతను ప్రస్తావించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పచ్చదనం పెంపు, ప్రకృతి సంపదల పరిరక్షణలో అధికారులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని కోరారు.ఈ సందర్భంగా అధికారులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సేవలో తమ వంతు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు తెలిపారు.

# భద్రాచలం కోర్టు ఆవరణలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2:**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, నేడు భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మరియు అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో జెండా వందన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.
ఈ వేడుకల్లో భాగంగా ఉదయం 8:30 గంటలకు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ శివనాయక్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలోని చైతన్యాన్ని, త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. న్యాయవ్యవస్థలో పారదర్శకత మరియు మానవీయ విలువలతో కూడిన సేవలే సమాజానికి కొండంత అండని ఆయన అభివర్ణించారు.
ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసాచారితో పాటు సీనియర్ న్యాయవాదులు గోడపర్తి నాగరాజు పాల్గొని ప్రసంగించారు. న్యాయవాద వృత్తిలోని నైతికతను, ప్రజాస్వామ్య విలువలను



కాపాడటంలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని, రాజ్యాంగం కల్పించిన హక్కులను సామాన్యులకు చేరవేస్తూ, న్యాయం కోసం నిరంతరం శ్రమించడమే మన అసలైన బాధ్యత అని వారు పేర్కొన్నారు.
అత్యంత ఉత్సాహంగా జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశ భక్తిని చాటుతూ, చట్టం పట్ల గౌరవాన్ని, సమాజ హితాన్ని కాంక్షిస్తూ జరిగిన ఈ వేడుకలు, భవిష్యత్తులో మరింత స్ఫూర్తితో ప్రజాసేవలో ముందడుగు వేయాలన్న సంకల్పంతో ముగిశాయి.

# జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్ గ్రామంలో గత 5 రోజుల క్రితం ప్రమాదవశాత్తు కాలిపోయిన 500 ఈత తాటి చెట్లను పరిశీలించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం( జూన్ 2)**

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...**
కన్నాపూర్ గ్రామంలోని దాదాపు 27 కుటుంబాలు ఈత వనాలపైనే ఆధారపడి ఉన్నాయన్నారు. ఇతవనాలు కాలిపోవడం వల్ల వారి జీవనోపాధి లేకుండా అయిందని ఐదు రోజుల క్రితం ప్రమాదవశాత్తు కాలిపోగా ఇప్పటివరకు అధికారులకు ఎలాంటి సమాచారం లేదనడానికి ఈ ప్రభుత్వం గౌడన్న లపై ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుందని అన్నారు.వెంటనే అధికారులు ప్రభుత్వం స్పందించి గౌడన్నలకు తగిన



నష్టపరిహానే అందజేయాలని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో కేసీఆర్ గారు చెట్టు శిస్తు మాఫీ చేశారని మరియు అనుకోకుండా ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి జారి కింద పడితే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా



కల్పించి గౌడన్న లకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిలిచిందని అన్నారు.
ఈ కార్యక్రమంలో దీ=వా నాయకులు ఆనంద్ రావు గంగారెడ్డి గ్రామ సర్పంచ్ సతీష్ గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రభు గౌడ సంఘ అధ్యక్షుడు గంగారం గౌడ్ మురళి గౌడ్ మిస వేణు గోపాల్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత,

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 2, 2026:**
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు అన్నారు. 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, ఇతర ప్రభుత్వ అధికారులు, కాలుష్య



నియంత్రణ మండలి ఎ.ఇ.ఇ. వీరేశ్ లతో కలిసి ప్లాస్టిక్ కాలుష్యంపై అవగాహన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సలహాదారు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి హానికారక ప్రభావం కలుగుతుందని, ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి, నీరు, జీవ వ్యవస్థలకు నష్టాలు జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. నిత్యజీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి నియమాలు, ప్రత్యామ్నాయ మార్గాలు పాటించాలని, పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలకు మంటలు.. రైతులకు అప్రమత్తత అవసరం

**ఎల్కతుర్తి, జూన్ 2 (జనసముద్రం)**
హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రిలయన్స్ గ్యాస్ కార్యాలయం ఎదురుగా ఉన్న వ్యవసాయ భూముల్లో మంగళవారం ఉదయం గడ్డి దిబ్బలు, పంట అవశేషాలకు మంటలు అంటుకున్న ఘటన చోటుచేసుకుంది. ఉదయం సుమారు 7:30 గంటల సమయంలో మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంతాల్లో ఆందోళన నెలకొంది.ప్రభుత్వం పంట కోతల అనంతరం వరి కొయ్యకాలు, పంట అవశేషాలను కాల్చవద్దని పదేపదే అవగాహన కల్పిస్తున్నప్పటికీ కొంతమంది రైతులు ఇంకా ఈ విధానాన్ని



కొనసాగించడం ఆందోళన కలిగిస్తోంది. పంట అవశేషాలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరగడంతో పాటు భూమి సారవంతత తగ్గిపోవడం, సమీప ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.ఘటన స్థలంలో గడ్డి దిబ్బలు మంటల్లో కాలిపోతుండగా పలువురు రైతులు అక్కడే ఉన్నట్లు స్థానికులు తెలిపారు. అయితే మంటలు ఎలా ప్రారంభమయ్యాయన్నది ఇంకా స్పష్టత రాలేదు.ఎవరైనా ఉద్దేశపూర్వకంగా నిప్పంటించారా లేదా అనుకోకుండా మంటలు చెలరేగాయా అనే విషయంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.పంట అవశేషాలను కాల్చే పద్ధతిని రైతులు పూర్తిగా మానుకుని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి.మండల తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,గోలి పింగల్ రెడ్డి,పొట్టోల శ్యామ్ గౌడ్,మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్,మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్,పింగల్ అన్న సేవాదళ్ అధ్యక్షులు ఎండి.మోయిన్,బీజేవైఎం నాయకులు పొట్ట నవీన్ కుమార్,నాయకులు ఎలుగల నరేందర్,తుమ్మల నరసింహారెడ్డి,దేవరుప్పల శ్రీధర్,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది,తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆముదాల శ్రీధర్ గౌడ్.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు, గ్రామపంచాయతీ వార్డ్



సభ్యులు గొట్టిముక్కల నరేందర్ రెడ్డి,గడ్డం నర్సింగరావు,పసుపుల నర్సింగ్ రావు,గడ్డం సుధాకర్,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఎండి సాదక్,ఉపాధ్యక్షులు కొరిమిళ్ళ గణేష్ రెడ్డి,పొగాకు పరమేష్,సీనియర్ నాయకులు కొలిచెలిమే ఐలయ్య,పంపరీ ఎల్లయ్య,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నెమరగోముల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా భాస్కర్ బాధ్యతల స్వీకరణ

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల గ్రామపంచాయతీ నూతన కార్యదర్శిగా సూర్యపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండలం కోటి నాయక్ తండాలో విధులు నిర్వహించిన ఓరుగంటి భాస్కర్ బదిలీపై



నెమరగోముల గ్రామానికి రావడం జరిగింది.నెమరగోముల గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన పాల్ రెడ్డి కవిత బదిలీపై రాఘవపురం గ్రామానికి వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా నూతన కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం ,జూన్ 03,2026



## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు.. క్లీన్ స్వీప్ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూన్ 2;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని ప్రధాన రహదారి పై క్లీన్ స్వీప్ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికులతో కలిసి టీడీపీ సీనియర్ నాయకులు యొనుముల కేశవరెడ్డి, టీడీపీ మహిళా నాయకురాలు పచ్చిపాల అనురాధ, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మద్దినేటి శాంతి కలిసి రోడ్డు మీద ఉన్న చెత్తాచెదారం ను క్లీన్ చేయటం జరిగింది.

## పొందుగల అంగన్వాడి సెంటర్లో కిషోరి వికాసం2026 వేసవి సెలవల్లో శిక్షణ కార్యక్రమాలు సెక్షన్ -10 స్మార్ట్ఫోన్ వినియోగం.

**మైలవరం జూన్ 2: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం లోని ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు పుల్లూరు సెక్టార్ పరిధిలోని పొందుగల గ్రామం పంచాయతీలో మంగళవారం అన్ని అంగన్వాడి సెంటర్లో అంగన్వాడీలో18 లోపు గల బాలికలకు స్మార్ట్ ఫోన్ వినియోగం సైబర్ మోసాలు పట్ల అవగాహన ఆకతాయిల నుంచి రక్షణ మరియు తనను తాను రక్షించుకోనే తట్లు అంగన్వాడి సెంటర్లో అవగాహన సందస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టీచర్లు సరోజినీ, అంజలి, కనకదుర్గ దేవి,మరియు అంగన్వాడి హెల్పర్స్ రాజ్యలక్ష్మి ,స్వాతి, తిరుపతమ్మ



,మరియు గ్రామ ప్రజలు ప్రముఖులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మాచర్ల పట్టణంలో జరిగిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం





**పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 2 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి);**
మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు..మాచర్ల పట్టణంలోని అంబేద్కర్ పార్క్ సెంటర్ నందు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీఫ్ కార్యక్రమంలో భాగంగా ప్రాంతాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన వాతావరణం సాధ్యపడుతుందని ప్రజలకు అవగాహన పరిచి, ప్రధాన రహదారిపై ఉన్న వ్యర్థాలను పారిశుధ్య కార్మికులు, అధికారులు కూటమి పార్టీల శ్రేణులతో కలిసి తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ 3 మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మున్సిపల్ కమిషనర్ వేణు బాబు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ లు షేక్ మదార్ సాహెబ్, పోలూరి నరిసింహారావు, టిడిపి మాజీ కౌన్సిలర్ లు, టిడిపి సీనియర్ నాయకులు యొనుముల కేశవరెడ్డి, కజ్జం సైదయ్య, మద్దిగపు చిన్న వెంకట్రామి రెడ్డి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కొమెర అనంతరాములు, మాచర్ల టౌన్ బూత్ ఇన్‌చార్జ్ లు, టిడిపి సీనియర్ మహిళలు పాల్గొన్నారు.


## రైతులకు సబ్సిడీ కింద పిల్లి పెసర విత్తనాలు పంపిణీ చేసిన దొండపాటి విజయ్ కుమార్

**మైలవరం జూన్ 2: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం లోని కీర్తిరాయునిగూడెం గ్రామంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద రైతులకు సబ్సిడీ కింద పిల్లి పెసర విత్తనాలను మండల వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లైవ్ స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్ అందజేశారు, అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర రైతులకు విత్తనాలు,




ఎరువులు ఆలస్యం లేకుండా ప్రభుత్వం అందజేస్తుందని, శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసి రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందుల నాగేశ్వరరావు, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు తోట మాధవరావు, రైతు నియకులు బట్టా సాంబశివరావు, సుబ్బారావు, బండారు మాధవరావు రైతు సోదరులు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న షేక్ జానీ భాష



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూన్ 2 ;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లో మంగళవారం క్లీన్ స్వీప్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ భాష పాల్గొని మున్సిపాలిటీ సిబ్బందితో మురికి కాలువల్లో, రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారం ను క్లీన్ చేయించడం జరిగింది.

## పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై శనిగరపు వెంకటేష్ ఆగ్రహం తెలంగాణ ప్రజల గౌరవాన్ని కాపాడాలి : వెంకటేష్

**ఎల్కతుర్తి, జూన్ 2 (జనసముద్రం)**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన శనిగరపు వెంకటేష్ తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన నాయకులు, ఉద్యమకారులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, సినీ నటుడు పవన్ కళ్యాణ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణలో నివసిస్తూ తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడటం సరికాదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి భారతీయుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలు ఉన్నాయని, తెలంగాణ ప్రభుత్వం అందరికీ గౌరవప్రదమైన జీవన అవకాశాలు కల్పిస్తోందన్నారు. అలాంటి రాష్ట్రంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు.పవన్ కళ్యాణ్



తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయకుండా రాజకీయ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

## దొరవారిసత్రం తహశీల్దార్ 'రాజేంద్ర' ల్యాండ్ సెటిల్మెంట్ దందా, పోటా ( పి ఓ టి ) చట్టాన్ని తుంగలో తొక్కి భారీ ముడుపుల పర్వం?

**- సొంత కార్యాలయం ఇచ్చిన ఆర్టీఐ ( ఆర్టిఐ) రికార్డులనే బేఖాతరు చేసిన నాటి నాయుడుపేట ఎమ్మార్వో రాజేంద్ర!**
**- నిరుపేద దళితుల అసైన్మెంట్ భూమిపై చట్టవిరుద్ధ ప్రొసీడింగ్స్ ఆక్రమణదారుల దొంగ అగ్రిమెంట్లకే తహశీల్దార్ రాజేంద్ర పెద్దపీట.**
**- సీటు మారితే పాపాలు పోతాయా? దొరవారిసత్రంలో కూర్చున్నా విచారణ తప్పదంటున్న బాధితులు!**



**నెల్లూరు, జూన్ 2, జనసముద్రం జిల్లా ప్రతినిధి**
చట్టాన్ని రక్షించి, పేదలకు అండగా నిలవాల్సిన ఒక బాధ్యతాయుతమైన ప్రభుత్వ అధికారి.అవినీతి బంధాలకు లోనై, ఆక్రమణదారుల దగ్గర భారీగా ముడుపులు పుచ్చుకుని, చట్టాలనే తుంగలో తొక్కిన ఘోర వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేట మండల తహశీల్దార్‌గా పనిచేసి, ప్రస్తుతం దొరవారిసత్రం మండలానికి బదిలీపై వెళ్లిన రాజేంద్ర, నాయుడుపేటలో చేసిన ఒక భూ అక్రమ ప్రొసీడింగ్ వ్యవహారం ఇప్పుడు జిల్లా రెవెన్యూ వర్గాల్లో తీవ్ర సంచలనంగా మారింది.

**చట్టం ఏం చెబుతోంది? రాజేంద్ర ఏం చేశారు?:**
ఆంధ్రప్రదేశ్ అసైన్‌మెంట్ భూములను (నిషేధ చట్టం-1977 - పి ఓ టి యాక్ట్) ప్రకారం, నిరుపేదలకు ప్రభుత్వం కేటాయించిన అసైన్మెంట్ భూములను ప్రైవేట్ వ్యక్తులు కొనడం గానీ, అగ్రిమెంట్లు రాసుకోవడం గానీ చట్టరీత్యా పూర్తిగా నేరం. ఆ పత్రాలకు చట్టబద్ధత సున్నా అని సాక్షాత్తూ సుప్రీంకోర్టు సైతం స్పష్టం చేసింది. అయినప్పటికీ, నాయుడుపేట మండలం బీరదవాడ గ్రామంలోని సర్వే నెంబర్ 67 లో గల ఒక నిరుపేద కుటుంబానికి చెందిన 1 ఎకరా 20 సెంట్లు భూమిపై కొందరు ఆక్రమణదారులు దొంగ డాక్యుమెంట్లు సృష్టించారు. దీనిపై బాధితులు ఆ నాటి తిరుగులేని 10-1 కాపీ, ఆర్‌ఓఆర్, పాత అడంగల్ వంటి పక్కా ప్రభుత్వ రికార్డులను కళ్లముందు పెట్టినా,అప్పటి నాయుడుపేట తహశీల్దార్‌రాజేంద్ర వాటిని కనీసం పట్టించుకోలేదు. అవతలి ఆక్రమణదారులు తెచ్చిన, చట్టం ముందు చెల్లని పాత ప్రైవేట్ అగ్రిమెంట్లు, దొంగ చలానాలను చూసి.. "అవతలి వాళ్లే కరెక్ట్" అనేలా ఒక తప్పుడు, అక్రమ ప్రొసీడింగ్ రిపోర్టును జారీ చేసి తన అవినీతి బుద్ధిని చాటుకున్నారు.
సొంత ఆఫీస్ ఆర్టిఏ నివేదికనే బేఖాతరు చేసిన తహశీల్దార్ రాజేంద్ర అత్యంత హాస్యాస్పదమైన విషయం ఏంటంటే,సదరు భూమి మార్పిడి జరిగినట్లు కార్యాలయంలోని డి-రిజిస్టర్ నందు ఎటువంటి నమోదు లేదు, అలాగే అసైన్‌మెంట్ కమిటీ ఆమోదం లేదు అని అదే నాయుడుపేట తహశీల్దార్ కార్యాలయం ఆర్టీఐ ద్వారా అధికారికంగా లిఖితపూర్వక నివేదిక ఇచ్చింది. సొంత కార్యాలయం ఇచ్చిన రికార్డులనే బేఖాతరు చేస్తూ, ఆక్రమణదారుల నుంచి అందిన భారీ ముడుపుల కోసమే తహశీల్దార్ రాజేంద్ర ఆ తప్పుడు ప్రొసీడింగ్ లెటర్ ఇచ్చారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.చట్టబద్ధంగా విచారణ జరపాల్సిన అధికారి, దళారీ లాగా వ్యవహరించి బాధితులను నట్టేట ముంచారు.
స్థానచలనం కలిగినా విజిలెన్స్ విచారణ తప్పదు.
నాయుడుపేటలో ఈ రకమైన ల్యాండ్ సెటిల్మెంట్లు పూర్తి చేసి, ఏమీ తెలియనట్లు ప్రస్తుతం దొరవారిసత్రం .!20లో తహశీల్దార్‌గా రాజేంద్ర కుర్చీ ఎక్కారు. సీటు మారినంత మాత్రాన చేసిన పాపాలు, అవినీతి అక్రమాలు మాసిపోవని బాధితులు హెచ్చరిస్తున్నారు. చట్టాన్ని ఉల్లంఘించి, రికార్డులను తారుమారు చేస్తూ తప్పుడు ప్రొసీడింగ్స్ ఇచ్చిన దొరవారిసత్రం తహశీల్దార్ రాజేంద్ర పై విజిలెన్స్ అండ్ విచారణ జరపాలని, ఆయనను తక్షణమే సస్పెండ్ చేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కి పక్కా ఆధారాలతో ఫిర్యాదులు అందనున్నాయి. అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన ఇలాంటి అధికారుల తీరుపై జిల్లా ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## అనంతగిరి జెడ్పీటీసీ ఆధ్వర్యంలో సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన మండల అధ్యక్షులు చిట్టం మురళి

**అనంతగిరి జనసముద్రం న్యూస్:జూన్ 03**
యువత శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరం : చిట్టం మురళి
అనంతగిరి మండలంలోని ఎగువ శోభ పంచాయతీ కమలాపురం జాంగూడలో జెడ్పీటీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్‌ను జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి ఘనంగా ప్రారంభించారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రోత్సాహం అందించడం లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌కు స్థానిక ప్రజలు, యువకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.
క్రీడాకారులతో పరిచయం అయిన అనంతరం టోర్నమెంట్‌ను ప్రారంభించిన చిట్టం మురళి, మొదటి మ్యాచ్‌లో పాల్గొనే ఆటగాళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. యువత తమ ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపగలరని అన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి కాలంలో యువత మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని, దాని వల్ల ఆరోగ్య సమస్యలు పెరిగే అవకాశం







ఉందన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సమన్వయ భావన, పోరాట పటిమను పెంపొందిస్తాయని చెప్పారు. ఓటమిని తట్టుకుని విజయాన్ని అందుకునే ధైర్యాన్ని క్రీడలు నేర్పుతాయని పేర్కొన్నారు.
జెడ్పీటీసీ ఆధ్వర్యంలో ఇంతటి చక్కటి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో సంతోషకరమని, ఇందుకునిర్వాహకులనుప్రత్యేకంగాఅభినందించారు. భవిష్యత్తులో కూడా యువత అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.
క్రీడల ద్వారా గ్రామాల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడటంతో పాటు యువతలో ఐక్యత పెరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎగువ శోభ పంచాయతీ మాజీ సర్పంచ్, సింహాద్రి అనంతగిరి సూపర్ సర్పంచ్ నాగులు, ఎగువ శోభ మాజీ సూపర్ సర్పంచ్ సుబ్బారావు, జనసేన మండల నాయకులు లక్ష్మణ్, మధు, తెలుగు దేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ సందీప్ (బాబీ), సీనియర్ నాయకులు భీమన్న, సీపీఎం నాయకులు చిన్న గంగులు, పీసా కమిటీ ఉపాధ్యక్షులు పాంగి రాము, జగన్, వార్డు సభ్యులు రంగోలి రాము, మధు టీడీపీ నాయకులు గురుమూర్తి, కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ శాంతి రావు, అలాగే నిర్వాహకులు రాజు, సుబ్బారావు, ధర్మ,తదితరులు పాల్గొన్నారు.
టోర్నమెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామ యువత, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. పోటీల్లో పాల్గొనే జట్లకు నిర్వాహకులు క్రీడాస్ఫూర్తితో ఆడాలని సూచించారు. రానున్న రోజుల్లో టోర్నమెంట్ మరింతఉత్కంఠభరితంగా సాగుతుందని, విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
గ్రామీణ యువతలో ప్రతిభకు వేదికగా నిలుస్తున్న ఈ సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం కావాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు. క్రీడల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

## జిల్లాలో గిరిజనులు ఎక్కువగా ఉన్న 20 గ్రామాలలో త్రాగు నీరు, విధ్యుత్,అంతర్గత రోడ్లు వంటి మౌలిక వసతులు తక్షణమే కల్పించాలని జిలా కలెక్టర్ హిమాన్ష్ శుక్లా సంబదిత అధికారుల కుఆదేశం



**నెల్లూరు, జూన్ 2 జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
మంగళవారం ఉదయ స్థానిక కలెక్టర్ కార్యాలయములోని తిక్కన ప్రాంగణములో ఐ.టి.డి.ఎ ఆద్వర్యములో జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యానాదులు, ఎరుకల, సుగాలీలు, చెంచులు మరియు నక్కల వాళ్ళు అధికంగా ఉన్న గ్రామాలలో సంబందిత 24 శాఖలు గిరిజనుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల శాఖనుండి కనీసం 5 మందిని గుర్తించి వారిని ఔత్సాహిక పారిశ్రీమిక వేత్తలుగా ఎదిగే విధంగా 3 నేలల్లోపల తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధముగా మత్స్య శాఖ కూడా చెరువులు, బోట్ల మంజూరు విషయములో కనీసం 5 మందిని గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిచాలన్నారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో విధ్యుత్ సౌకర్యం కల్పించాలని విధ్యుత్ శాఖ అధికారులకు సూచించారు. బడి పిలుస్తోంది కార్యక్రమం ద్వారా గిరిజన పిల్లలను ఎక్కువ మందిని బడులలో చేర్పించాలని సూచించారు.
జాతీయ ఉపాధి హామీ పథకంలో పని దినాల కల్పనలో కూడా ప్రాధాన్యత కల్పించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి శాఖ స్వయం సహాయక గ్రూపుల ఏర్పాటులో గిరిజనులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు.
ఈ కార్యక్రమములో ఐ.టి.డి.ఎ పి.డి శ్రీనివాసులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొనారు.

## కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా కొత్త సత్తిరెడ్డి, బాధ్యతలు స్వీకరణ,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల ప్రతినిధి జూన్ 2:**
భీమారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడి గా భీమారం గ్రామానికి చెందిన కొత్త సత్తిరెడ్డి మంగళవారం రోజు (తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం) సందర్భంగా పదవి బాధ్యతలు చేపట్టారు, కొత్త సత్తిరెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి ఇచ్చిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి , మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, భీమారం మండల పార్టీ అధ్యక్షుడు పొడేటి,రవి కృతజ్ఞతలు తెలిపారు



# లక్ష్మీ గారి పల్లి పి హెచ్ సి సెంటర్‌లో ఆశా కార్యకర్తల సమస్యలపై ఏఐటీయూసీ సమావేశం

**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జూన్ 02 నియోజకవర్గ న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు**



ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం లక్ష్మీ గారి పల్లి రైల్వే కోడూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి ) నందు 02-06-2026 మంగళవారం ఏఐటీయూసీ ఆశ కార్యకర్తల నియోజవర్గ నాయకురాలు పి రత్నమ్మ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ నియోజకవర్గ నాయకులు కామ్రేడ్ దాసరి జయచంద్ర, ముఖ్య అతిథిగా పాల్గొని, ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడారు.

ఈ సందర్భంగా కామ్రేడ్ రాధాకృష్ణ, దాసరి జయచంద్ర మాట్లాడుతూ, గ్రామీణ ప్రజారోగ్యానికి వెన్నెముకగా నిలుస్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వం వాలంటీర్లుగా చూస్తూ కనీస వేతనం కూడా ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. నెలకు రూ.10,000/- గౌరవ వేతనంతో 24 గంటలు పనిచేయిస్తూ, ఇన్సెంటివ్ కూడా 6 నెలలు పెండింగ్ పెడుతున్నారని విమర్శించారు.

ఏఐటీయూసీ - ఆశా వర్కర్స్ యూనియన్ ప్రధాన డిమాండ్లు

కార్మికులుగా గుర్తింపు వాలంటీర్ ముసుగు తొలగించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.

కనీస వేతనం రూ.36,000/-కేంద్ర కనీస వేతన చట్టం వర్తింపజేసి ఫిక్స్డ్ జీతం రూ.36,000/- G DA ఇవ్వాలి. ఇన్సెంటివ్ విధానం రద్దు చేయాలి.

పర్మినెంట్ ఉద్యోగం కాంట్రాక్ట్ విధానం రద్దు చేసి 60 ఏళ్ల వరకు ఉద్యోగ భద్రత, పెన్షన్ కల్పించాలి.

ఈ ఎస్ ఐ, పిఎఫ్ , గ్రూప్ ఇన్సూరెన్స్: అన్ని సామాజిక భద్రతా పథకాలు వర్తింపజేయాలి. కోవిడ్‌లో చనిపోయిన ఆశాల కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి.

పని గంటలు & సెలవులు:8 గంటల పని విధానం, ఆదివారం, పండుగ సెలవులు ఇవ్వాలి.

స్మార్ట్ ఫోన్ & TA: ఆన్‌లైన్ రిపోర్టింగ్ కోసం స్మార్ట్ ఫోన్, నెలకు రూ.500/- డేటా చార్జీలు, రూ.3,000/- ప్రయాణ భత్యం ప్రభుత్వమే ఇవ్వాలి.

యూనిఫాం & వైద్య కిట్: ఏడాదికి 2 చీరలు, బిపి మిషన్, థర్మామీటర్, గ్లూకోమీటర్, మెడికల్ కిట్ ఇవ్వాలి.

పెండింగ్ ఇన్సెంటివ్: గత 2 ఏళ్ల పెండింగ్ ఇన్సెంటివ్ వడ్డీతో సహా వెంటనే చెల్లించాలి.

ప్రమాద బీమా: విధి నిర్వహణలో ప్రమాదం జరిగితే రూ.10 లక్షల బీమా కల్పించాలి.

POSH కమిటీ: లైంగిక వేధింపుల నిరోధానికి ప్రతి గ్రానజలో గ్రానాన చాష్ కమిటీ వేయాలి.

ఈ డిమాండ్ల సాధన కోసం జాతీయ స్థాయిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం ఫిక్స్డ్ జీతం రూ. చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు జి ఓ ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు.

ఈ సమావేశంలో కోడూరు మండల ఆశా కార్యకర్తలు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తిని సహకరిస్తున్న మండవ చారిటబుల్ ట్రస్ట్అందిస్తున్న



**పల్నాడు జిల్లా ప్రతినిధి, జన సముద్రం న్యూస్ ,జూన్ 02**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో టెన్నిస్ బాల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న సందర్భంగా మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండల రవి ప్రధమ బహుమతి 30 వేల రూపాయలను ఎస్సీ మాదిగ కాలనీ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కు మండల చారిటబుల్ ట్రస్ట్ సన్నిహితుల ద్వారా టోర్నమెంట్ మొదట బహుమతిగా మాచర్ల పెద్దారెడ్డి టీం 30 వేల రూపాయలను గెలుచుకోగా వారికి గ్రామస్తుల సమక్షంలో అభిమానులందరూ చూస్తుండగా క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహిస్తూ క్రీడారంగంలో యువత ఎల్లప్పుడూ ముందుండాలని ఆరోగ్యకరమైన జీవితాన్ని జీవించాలని స్ఫూర్తిదాయ జీవితాన్ని జీవించాలని గ్రామస్తుల సమక్షంలో 30 వేల రూపాయల ప్రధమ బహుమతిని పొందిన పెద్దారెడ్డి టీంకు అందజేశారు. యువత ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా అన్ని రంగాల్లో ముందుండి తమ జీవితాలను సంతోష్కరంగా ఆహ్లాదించాలని మండవ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని మండవ చారిటబుల్ ట్రస్ట్ సన్నిహితులు తెలియజేశారు. అలాగే రెండో బహుమతి మాచర్ల ఇస్సాకు కుమారుడు యెహోను, మాచర్ల ఇశ్రాయేలు కుమారుడు మరియదాసు 20వేల రూపాయలు అందజేశారు. అలాగే తృతీయ బహుమతి సానియా ప్లేవుడ్ అండ్ గ్లాస్ తృతీయ బహుమతి పదివేల రూపాయలు అందజేశారు. తదనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ముటుకూరు గ్రామంలో జరుగుతున్న క్రీడా స్ఫూర్తికి తోడ్పడిన ప్రతి ఒక్కరికి అలాగే క్రీడ అభిమానులకు అభినందనలు తెలియజేస్తూ ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్లు ఎన్నో అభినందనీయంగా జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రతి ఒక్కరు సహకరించాలని సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తూ మనస్ఫూర్తిగా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ మరింత క్రీడా స్ఫూర్తిని ఆహ్వానించాలని కోరుకుంటూ సెలవు తీసుకున్నారు.

# మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ

**తూర్పుగోదావరి/సీతానగరం/ జూన్ 2/ జనసముద్రం న్యూస్ :**



మలేరియా వ్యతిరేక మాసోత్సవాన్ని పురస్కరించుకుని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మలేరియా శైలజారాణి, డాక్టర్ వి.భవాని నేతృత్వంలో పీహెచ్సీ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ భవాని మాట్లాడుతూ, ఆడ ఎనాఫిలిస్ దోమ కుట్టడం వల్ల మలేరియా వస్తుందని, అశ్రద్ధ చేస్తే ఇది మెదడుకు సోకి ప్రాణాపాయంగా మారుతుందని హెచ్చరించారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో టైర్లు, కొబ్బరి చిప్పలు, పూల కుండీలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం “డ్రై డే“ పాటించాలని కోరారు. జ్వరం వస్తే వెంటనే ఆశా కార్యకర్తను లేదా హెల్త్ సెంటర్‌ను సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ ర్యాలీలో ఎంబీహెచ్ఈఓ వై.ఎస్. రాయుడు, పీహెచ్ఎన్ ఆదిలక్ష్మి, సూపర్‌వైజర్ సుధాకర్, ఎల్.టి శిల్ప, దైవకృప, ఏ ఎన్ ఎమ్ లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి సహకారంతో జీలుగుగా విత్తనాలను పంపిణీ చేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 3**

మండల కేంద్రంలోని స్థానిక రైతు సేవా కేంద్రం (ఆర్‌బికె) లో మంగళవారం రైతులకు రాయితీపై జీలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్.ఎమ్.డి. షఫీ నాయక్ హాజరై, రైతులకు విత్తన బస్తాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక చొరవ, సహకారంతో నియోజకవర్గంలో రైతు సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలోకి వేగంగా చేరుతున్నాయని కొనియాడారు. మంత్రి దిశా నిర్దేశంలో రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే పచ్చిరొట్ట ఎరువుల (జీలుగ) విత్తనాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని వివరించారు.జీలుగ సాగు చేయడం వల్ల భూమిలో నత్రజని శాతం పెరిగి, భూసారం గణనీయంగా మెరుగవుతుందని, తద్వారా రైతులు తదుపరి పంటల్లో పెట్టుబడి ఖర్చులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించవచ్చని ఆయన రైతులకు సూచించారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి, రైతుల అభ్యున్నతికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. రైతులందరూ ఈ రాయితీ విత్తనాల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బి. పెద్ద రెడ్డెయ్య, రైతు సేవా కేంద్రం సిబ్బంది భూపేష్, అహ్మద్ అలీ మరియు మండల పరిధిలోని రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విజయవాడ జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి జన్మదిన వేడుకలు

## మహిళలకు చీరలు, బాటసారులకు మజ్జిగ పంపిణీ చేసిన కూటమి నాయకులు

**విజయవాడ జన సముద్రం ప్రతినిధి సురేష్ జూన్2**





విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ప్రజానీకానికి అత్యంత తక్కువ సమయంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రజల నమ్మకం సంపాదించుకున్నారనీ జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో సితార సెంటర్ వద్ద ఎమ్మెల్యే సుజనా చౌదరి జన్మదిన వేడుకలు సేవా కార్యక్రమాలతో కలిసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా భారీ కేక్ నీ జనసేన పార్టీ సీనియర్ నాయకులు పెనుగొండ సుబ్బరాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయం కార్యదర్శి ప్రతిపాటి శ్రీధర్ కట్ చేశారు. అనంతరం మహిళలకి చీరలు పంపిణీ, బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్ మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా సుజనా చౌదరి ఎన్నికైన నాటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. దానికి నిదర్శనమే విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గాల్లో మొదటి నియోజకవర్గంగా పేరు పొందిందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు విడుదల చేసిన ర్యాంకింగ్స్ లో కూడా మొదటి స్థానం సంపాదించిందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు సొంత నిధులతో సైతం కల్పించిన ఘనత ఎమ్మెల్యే సుజనా చౌదరికే దక్కింది అన్నారు. ముఖ్యంగా వేసవికాలంలో చల్లటి నీరు పలు ముఖ్య కూడల్లో పంపిణీ చేయడం, సంవత్సరం పొడవునా మెడికల్ క్యాంపులు నిర్వహించడం ప్రజలు ఎంతగానో స్వాగతించారని పేర్కొన్నారు. కార్పొరేట్ కంపెనీలతో భాగ్యస్వామ్యమై సోషల్ రెస్పాన్సిబులిటీ కింద నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వపరంగా కూడా అత్యధిక నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీలు వేయిస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తిరుపతి సురేష్, గన్ను శంకర్, మరుపిల్ల రాజేష్, అత్తులూరి పెదబాబు, తమ్మిన లీల కరుణాకర్, సమతం సత్తిబాబు, కార్తీక్, జనసేన పార్టీ కార్యకర్తలతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్ది సినిమా విజయవంతం అవ్వాలని భారీ స్క్రీన్ ఏర్పాటు చేసిన మా మిత్ర మండలి నిర్వాహకులు

## భారతదేశంలోనే మొట్ట మొదటిసారిగా పెద్ది కొరకు భారీ స్క్రీన్ ఏర్పాటు చేసిన చింతల రామారావు (బాబీ), చింతల రవికుమార్ (చంటి)







**విజయవాడ జనసముద్రం ప్రతినిధి సురేష్**

విజయవాడ గాంధీనగర్ లో మా మిత్ర మండలి, మా ఆర్ట్స్ యొక్క పర్యవేక్షణలో భారతదేశంలోనూ మొట్టమొదటిసారి ఎక్కడలేని విధంగా పెద్ది సినిమా విజయవంతం అవ్వాలని గాంధీనగర్ లోని రాజ్ యువరాజ్ థియేటర్ ముందు అతిపెద్ద ఎల్ఈడి స్క్రీన్ జూన్ నెల మూడో తేదీ సాయంత్రం 6:00 కి ఏర్పాటు చేస్తున్నట్లు మా మిత్ర మండలి నిర్వాహకులు చింతల రామారావు (బాబీ), చింతల రవికుమార్ (చంటి), అడబాల కృష్ణాజీ మరియు మేస్త్రి ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి పెద్ద ఎల్ఈడి స్క్రీన్ ద్వారా మెగాస్టార్ చిరంజీవి కుటుంబ సభ్యుల యొక్క విశేషాలను ప్రదర్శన చేయనున్నట్లు స్పష్టం చేశారు. మెగా పవర్ స్టార్ నటించిన పెద్ది సినిమా విజయవంతం అవ్వాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయవాడ నగర రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులుముఖ్యఅతిథులుగాహాజరుకానున్న ట్లు స్పష్టం చేశారు. సినిమాలో నటించిన హీరోయిన్ జాన్వీ కపూర్ కి, సినిమా డైరెక్టర్ బుచ్చిబాబుకి, సినీ నిర్మాత కిలారు వెంకట సతీష్ కి, సినిమాలో నటించిన నటీనటులకు మరియు పని చేసిన సిబ్బందికి మెగా అభిమానులకు, పెద్ది సినిమా విడుదల ముందస్తుగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. జూన్ 4వ తేదీన విడుదలయ్యే పెద్ది సినిమా ప్రపంచవ్యాప్తంగా ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కావున జూన్ నెల మూడో తేదీన సాయంత్రం ఆరు గంటలకి సినీ అభిమానుల కొరకు, మెగా అభిమానుల కొరకు, రాజకీయ పార్టీలు, కుల మతాలకతీతంగా నగర ప్రజల కొరకు, ప్రత్యేక విశేషాలతో ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నిడమానూరు అభివృద్ధి పనులు పై వైసీపీ నేత ఆరోపణలను ఖండించిన టీడీపీ నాయకులు

- అలంకార్ బేకరీ నిర్మాణం పూర్తిగా చట్టబద్ధమే: బండి నాని
- ఆశించిన విధంగా డబ్బులు ఇవ్వలేదనే బేకరీపై రంగారావు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు
- బాపిరాజు చెరువు అభివృద్ధిని అడ్డుకోవడం దురుద్దేశపూరితం
- ఎనిమిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులను నెల రోజుల్లో పూర్తి చేశాం
- గత సర్పంచ్ హయాంలో రూ.2 కోట్ల అవినీతిపై చర్యలు ఎక్కడ?: నవీన్
- రంగారావు తన పై ఉన్న కేసులపై ముందుగా సమాధానం చెప్పాలి: నవీన్
- సిద్ధార్థ ఇన్‌ఫ్రా వెంచర్‌లో ఎలాంటి ఆక్రమణలు లేవని సర్వేల్లో తేలింది
- ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును విమర్శించే స్థాయి రంగారావుకు లేదు
- రామానగర్ నుంచి నెహ్రూనగర్ వరకు సర్వేకు సిద్ధం.. రంగారావుకు సవాల్





**గన్నవరం జనసముద్రం న్యూస్**

నిడమానూరు గ్రామ అభివృద్ధి, చెరువు ఆక్రమణల అంశంపై వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ సర్పంచ్ శీలం రంగారావు చేసిన ఆరోపణలను నిడమానూరు తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. నిడమానూరు అభివృద్ధి పై బహిరంగ చర్చ సిద్ధం అని సవాల్ విసిరారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు బండి వెంకట్రావు (నాని), తెలుగు యువత క్లస్టర్ ఇన్‌చార్జి ఆడుసుమిల్లి నవీన్, గ్రాజూ చైర్మన్ కానూరు యుగంధర్ తదితరులు మాట్లాడుతూ రంగారావు వ్యాఖ్యలను తిప్పికొట్టారు. గ్రామం మొదట్లో ఉన్న అలంకార్ బేకరీ అక్రమ నిర్మాణమని రంగారావు చేసిన ఆరోపణలను బండి నాని తోసిపుచ్చారు. అది బండి పున్నయ్యకు చెందిన సొంత స్థలమని, చట్టబద్ధంగా లీజుకు తీసుకుని నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఈ బేకరీ రాకతో గ్రామ ప్రవేశద్వారం అందంగా మారిందని, రోడ్డు స్థలాన్ని ఎక్కడా ఆక్రమించలేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణకు అవసరమైతే నిర్మాణాన్ని తొలగించేందుకు యజమానులు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. బాపిరాజు చెరువు విషయంలో రంగారావు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నారని విమర్శించారు. ఆయన సర్పంచ్‌గా ఉన్న సమయంలోనే చెరువు ఆక్రమణలకు గురైందని, అప్పుడు స్పందించని రంగారావు ఇప్పుడు దాతల సహకారంతో చెరువును అభివృద్ధి చేస్తుంటే అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. చెరువును సుందరంగా తీర్చిదిద్దుతూ వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తుంటే ఓర్వలేక బురదజల్లుతున్నారని ఆరోపించారు. చెరువులో పేరుకుపోయిన చెత్తను తొలగించి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతుంటే దానికి కూడా అభ్యంతరాలు వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామంలో డ్రైనేజీ నిర్మాణాన్ని ఒక వర్గం కోసమే చేశారన్న ఆరోపణలను బండి నాని ఖండించారు. ఎనిమిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులను కేవలం నెలరోజుల్లో పూర్తి చేశామని తెలిపారు. సర్పంచ్‌గా ఉన్న సమయంలోనే ఆ పనులను ప్రారంభించి, బిల్లులు కూడా చేయించుకున్న రంగారావు ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. డ్రైనేజీ నిర్మాణంతో శ్మశానవాటిక మునిగిపోతుందని చేస్తున్న ప్రచారం పూర్తిగా రాజకీయ డ్రామా అని పేర్కొన్నారు. తెలుగు యువత నాయకుడు ఆడుసుమిల్లి నవీన్ మాట్లాడుతూ, గత సర్పంచ్ హయాంలో జరిగిన సుమారు రూ.2 కోట్ల అవినీతిపై ఇప్పటికే పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు నమోదైందని, దీనిపై ఇప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోలేదని జిల్లా కలెక్టర్‌ను ప్రశ్నించారు. రంగారావుపై అటెంప్ట్ మర్డర్, పేకాట తదితర కేసులు నమోదై ఉన్నాయని అలాంటి వ్యక్తి నైతికత గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదని ఘాటుగా విమర్శించారు. నిడమానూరులో ఎవరు ఏ అక్రమాలకు పాల్పడ్డారో, ఎవరు అవినీతికి పాల్పడ్డారో బహిరంగంగా తేల్చుకుందామని, రామానగర్ నుంచి నెహ్రూనగర్ వరకు ఎవరి ఇంటికైనా వచ్చి సర్వే నిర్వహిద్దామని రంగారావుకు సవాల్ విసిరారు. గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి చేయని రంగారావు, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో ఎలాంటి గొడవలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, తమపై బురదజల్లడం మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పోరంకి రోడ్డులో సిద్ధార్థ ఇన్‌ఫ్రా వారు ఏర్పాటు చేసిన వెంచర్‌లో ఏడు సెంట్ల భూమిని ఆక్రమించారన్న ఆరోపణలను కూడా ఖండించారు. సీఆర్డీఏ నిబంధనల ప్రకారమే నిర్మాణాలు జరుగుతున్నాయని, ఇరిగేషన్ అధికారులు రెండుసార్లు సర్వే నిర్వహించినా ఎలాంటి ఆక్రమణలు లేవని తేలిందన్నారు. వెంచర్ నిర్మాణం అనంతరం రంగారావు అక్కడ ఒక ప్లాట్ అడిగారని, ఇవ్వకపోవడంతోనే ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు.ప్రతి చిన్న పనికి అక్రమ వసూళ్లతో గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన రంగారావు, ఇప్పుడు అభివృద్ధిపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని అని విమర్శించారు. ఇటీవల జిల్లా అధికార ప్రతినిధి హోదా వచ్చిన తర్వాత రంగారావు బాధ్యతారహిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును విమర్శించే స్థాయి ఆయనకు లేదని అన్నారు. సర్పంచ్ పదవిలో ఉన్నప్పుడు చేసిన అవినీతి బయటపడుతుందనే భయంతోనే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేగా యార్లగడ్డ వెంకట్రావు బాధ్యతలు చేపట్టిన తర్వాతే నిడమానూరు గ్రామం అభివృద్ధి చెందిందని, రంగారావు సర్పంచ్‌గా ఉన్నప్పుడు కనీసం వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయలేదని విమర్శించారు. తెలప్రోలులో సమావేశాలు పెట్టడం కాకుండా, దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని బండి వెంకట్రావు (నాని), ఆడుసుమిల్లి నవీన్ సవాల్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మాదల నానిబాబు, నల్లమోతు వందనం, పైడిముక్కల కిరణ్, దావీదు, శుభాకర్, రామ్మోహనరావు, జాలాది సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఉత్తర్వులను ధిక్కరిస్తున్న ఎండోమెంట్ అధికారులు: నందకుమార్ రెడ్డి ఆరోపణ

**అన్నమయ్య జిల్లా జనసముద్రం న్యూస్, జూన్ 2**

పుంగనూరు పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ విరూపాక్షి మారమ్మ అమ్మవారి దేవస్థానంపై ఎండోమెంట్ శాఖ చేపడుతున్న చర్యలు కోర్టు ఉత్తర్వులకు విరుద్ధమని దేవస్థానం కమిటీ అధ్యక్షుడు నందకుమార్ రెడ్డి మంగళవారం ఆరోపించారు. ఈ విషయమై అమరావతి హైకోర్టులో విట్ పిటిషన్ నెం. డబ్ల్యూ పి 7527/2026 దాఖలు చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కేసు విచారణలో భాగంగా 2026 మార్చి 16న హైకోర్టు యథాస్థితి కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసిందని అవి ప్రస్తుతం అమల్లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయినప్పటికీ ఎండోమెంట్ అధికారులు ఆలయంలోని హుండీని పగులగొట్టడం సీసీ



కెమెరాలను తొలగించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. అలాగే ఈ నెల 5న ఆలయానికి సంబంధించిన దిష్టి నిమ్మకాయలు గుమ్మడికాయలు కంకణాలు విక్రయ




హక్కుల కోసం బహిరంగ వేలం నిర్వహించడం చట్టవిరుద్ధమని ఆయన పేర్కొన్నారు. కోర్టు తుది తీర్పును తాము గౌరవిస్తామని నందకుమార్ రెడ్డి స్పష్టం చేశారు.







# పేపర్ క్రాఫ్ట్‌తో అలరించిన విద్యార్థులు.

## ద్వారకాతిరుమలలో ఉత్సాహంగా సాగిన వేసవి విజ్ఞాన శిబిరం.




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 2 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల శాఖా గ్రంథాలయంలో మంగళవారం నిర్వహించిన 'వేసవి విజ్ఞాన శిబిరం'లో విద్యార్థులు చేసిన పేపర్ క్రాఫ్ట్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థుల సృజనాత్మకతకు పదును పెట్టేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో, చిన్నారులు తమ చేతి వేళ్లతో కాగితాలను అద్భుతమైన వస్తువులుగా మలిచారు.రంగురంగుల కాగితాలను ఉపయోగిస్తూ, తమ ఊహాశక్తికి రూపం కల్పించిన విద్యార్థుల ప్రతిభ చూసేవారిని ముగ్ధులను చేసింది. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొని, ఎంతో ఆసక్తిగా పేపర్ క్రాఫ్ట్ కళను నేర్చుకున్నారు.

ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి ఎన్.సి.హెచ్. రామకృష్ణ మాట్లాడుతూ...విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించేందుకు గ్రంథాలయం ద్వారా ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వేసవి సెలవులను విజ్ఞానదాయకంగా మార్చుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.

# ఈవో త్రినాధరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేతలు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 2 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఈవో వేండ్ర త్రినాధరావు జన్మదినాన్ని పురస్కరించుకుని, ద్వారకాతిరుమల మండల భారతీయ జనతా పార్టీ నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు ఈవో కార్యాలయానికి వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు మరియు దేవస్థానాభివృద్ధిలో ఈవో త్రినాధరావు చూపుతున్న ప్రత్యేక శ్రద్ధను అభినందించారు. స్వామివారి ఆశీస్సులతో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతలపూడి స్పోర్ట్స్ కరాటే అకాడమీ నందు కోచ్ పి. సుమన్ రాజు ఆధ్వర్యంలో







**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జూన్ 02**

కరాటే ఇండియా ఆర్గనైజేషన్ రిఫరీ పల్లి ఈశ్వర్ గారి పర్యవేక్షణలో బెల్ట్ గ్రేడ్ టెస్ట్ మరియు వేసవి కరాటే శిక్షణ ముగింపు సభ వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టి. నర్సాపురం ఎం.ఈ.ఓ - ఎస్. కళ్యాణి, ఫిట్నెస్ ఎక్స్పర్ట్ - పి. దిలీప్, రాఘవేంద్ర మెడికల్స్ - కె. శ్రీనివాస్ హాజరై, విద్యార్థులకు ప్రశంసాపత్రాలు మరియు బెల్ట్ లు బహుకరించారు.

ఈ ఆధునిక కాలంలో పిల్లలకు చదువుతో పాటు మానసిక శారీరక దారుఢ్యం మరియు ఉల్లాసం ముఖ్యమని, స్పోర్ట్స్ కోటా లో ఉద్యోగాలు సంపాదించుకునే అవకాశం ఉందని, రాష్ట్ర జాతీయ స్థాయిలో చింతలపూడి నుంచి విద్యార్థులు పాల్గొనడం చాలా స్ఫూర్తిదాయకం అని వివరించారు.

కోచ్ పి. సుమన్ రాజు ను మరియు విద్యార్థులను తల్లిదండ్రులు అభినందించారు.

# నిమ్మనపల్లి మండల వైసీపీ కార్యకర్త ఖాదర్ బాషాను పరామర్శించిన నిస్సార్ అహ్మద్

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 2:-**

ప్రమాదవశాత్తు కాలు విరిగి మదనపల్లెలోని చంద్ర మోహన్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకొని చికిత్స పొందుతున్న నిమ్మనపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఖాదర్ బాషా గారిని, మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు.

ఈ సందర్భంగా ఖాదర్ బాషా గారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న నిస్సార్ అహ్మద్ గారు, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.



అలాగే పార్టీ తరపున ధైర్యం చెబుతూ, త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజా సేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు.

# అంగన్వాడి బడి పిలుస్తుంది కార్యక్రమం పై అవగాహన.






**జన సముద్రం న్యూస్ జూన్ 3 (పుల్లలచెరువు) .**

మండల కేంద్రమైన పుల్లలచెరువు సెక్టార్ లో మెయిన్ సెంటర్, కోడ్ నెంబర్(141) అంగన్వాడి సెంటర్ నందు అంగన్వాడి బడి పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ జూన్ నెల 1 వ తారీకు నుండి, 20వ తారీకు వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా3 సంవత్సరాల నుండి,6 సంవత్సరాల వయసు గల పిల్లల ఇంటికి వెళ్లి వారిని అంగన్వాడి సెంటర్ లో చేర్పించాలని చెప్పడం జరిగింది. ప్రైవేట్ స్కూళ్లకు బదులు అంగన్వాడి కేంద్రాలు పిల్లలకు బంగారు భవిష్యత్తుకు పునాది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కుమారి, కె రాణి , లు, ఆయాలు, పిల్లలు పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం ,జూన్ 03,2026

## ఉచిత హోమియోపతి క్యాంపు నందు అన్నప్రసాద భోజనాల పంపిణీ

## శాశ్వత దాతలుగా బొగ్గవరపు శ్రీనివాసరావు ధర్మపత్ని రాజ్యలక్ష్మి

**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి, జూన్ 2 :**
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని శ్రీ కొత్త రామకోటయ్య తాతగారి బాలభాను విద్యాలయం నందుప్రతి నెల చివరి వారంలో ఉచిత హోమియోపతి మరియు మందులు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసే కారంపూడి ప్రాంత ప్రజలు లకు శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో శాశ్వత దాతలుగా బొగ్గారపు శ్రీనివాసరావు ధర్మపత్ని రాజ్యలక్ష్మి కుమారులు రామకృష్ణ ప్రసాద్, వెంకట సిద్ధార్థ మరియు కుటుంబ సభ్యులు సహకారం అందించారు. ఈ సందర్భంగా బొగ్గవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఉచిత హోమియోపతి మందులకు వచ్చే ప్రజలకు నారాయణ సేవలో భాగంగా అన్నప్రసాద భోజనాలు పంపిణీ చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని, ఇటువంటి సేవా కార్యక్రమాలకు అందరూ సహాయ సహకారాలు అందించి ముందుకు నడిపించాలని కొనియాడారు, ఈ నారాయణ సేవా కార్యక్రమంలో ఉచిత హోమియోపతి నిర్వాహకులు శివానందం, అన్న



ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, పల్లా పద్మ, చింతల శారద, వుటుకూరి వాణి, సూరేధనలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, గుండా మహేశ్వరి, ఆతుకూరి అంజని, యక్కల రమాదేవి, బళ్లారి పార్వతి, మాడిశెట్టి పుష్పలత, సముద్రాల పద్మ, బచ్చు కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కొలిచే వారికి కొండంత అండ కుందుర్పమ్మ దేవత.






**కుందుర్పి, జూన్ 2:జనసముద్రం న్యూస్:**
కుందుర్పి కొండపై స్వయంభువుగా వెలసిన శ్రీ కుందుర్పమ్మ అమ్మవారికి మంగళవారం విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో కొండపైకి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, ఆకు పూజ, ఒడిబియ్యం, సమర్పించి కుంకుమ అర్చనతో భక్తదులు జ్యోతుల ఊరేగింపు పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
అమ్మవారి దర్శనం కోసం పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మహిళలు, యువత, వృద్ధులు కుటుంబ సమేతంగా పూజల్లో పాల్గొన్నారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి, పసుపు, కుంకుమ సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆలయం భక్తుల రద్దీతో కళకళలాడింది.
పూజల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు అమ్మవారి నామస్మరణతో కొండంతా మార్మోగించారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. పూజల అనంతరం తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.
ఆలయ కమిటీ భక్తుల సౌకర్యార్థం తాగునీరు, క్యూలైన్లు, విశ్రాంతి ఏర్పాట్లు చేసింది. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వచ్ఛంద సేవకులు సేవలందించారు. కొండపై భద్రతా ఏర్పాట్లు కూడా చేపట్టారు.
ఈ సందర్భంగా భక్తులు అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. రైతులకు మంచి పంటలు పండాలని, కుటుంబాల్లో శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని మొక్కుకున్నారు. కుందుర్పమ్మ తల్లి మహిమతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.
విశేష పూజలతో కుందుర్పి కొండ భక్తజన సందోహంతో సందడిగా మారింది. అమ్మవారి దర్శనం పొందిన భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,భక్తాదులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులు - 2026 కు దరఖాస్తుల ఆహ్వానం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, జూన్ 2 ;**
భారత ప్రభుత్వము ప్రతిష్టాత్మకమైన "ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులు - 2026" ను ప్రకటించినట్లు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోని అసాధారణ ప్రతిభావంతులైన పిల్లలను గుర్తించి, వారిని ఘనంగా సత్కరించడమే ఈ అవార్డుల యొక్క ముఖ్య ఉద్దేశ్యం.
సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం, విద్య, ధైర్యసాహసాలు, పర్యావరణం, క్రీడలు, కళలు, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు (Innovation), నైపుణ్యాలు మరియు నాయకత్వ లక్షణాలు మొదలైన రంగాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రతిభను కనబరుస్తున్న భారత సంతతికి చెందిన ఆసక్తి గల బాలురు, బాలికలు ఈ ఏడాది జూలై 31వ తేదీ లోపుగా తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా పంపించాలని సూచించారు.కేంద్రం నియమించిన కమిటీ ద్వారా దరఖాస్తులను పరిశీలించి, ఎంపిక కాబడ్డ బాలలకు ఈ అవార్డులను భారత రాష్ట్రపతి చే జనవరి నెలలో న్యూ ఢిల్లీ నందు ప్రధానం చేయడం జరుగుతుంది. ఈ అవార్డులు పొందుటకు



పత్రికా ప్రకటన

భారత ప్రభుత్వము ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులు - 2026 ప్రకటించినది. ఈ అవార్డుల యొక్క ముఖ్య ఉద్దేశ్యం దేశం లోని ప్రతిభా వంతులైన పిల్లలను సత్కరించడం. సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం, విద్య, ధైర్యసాహసాలు, పర్యావరణం, క్రీడలు, కళలు, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మొదలైన వాటిలో రాష్ట్రీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరుస్తున్న భారత సంతతికి చెందిన ఆసక్తిగల గల బాలలు ఈ ఏడాది జూలై 31 తేదీ లోపుగా దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా పంపించాలని సూచించారు. కేంద్రం నియమించిన కమిటీ ద్వారా పరిశీలించి, ఎంపిక కాబడ్డ బాలలకు ఈ అవార్డులను గౌరవ భారత రాష్ట్రపతి వారిచే జనవరి నెలలో న్యూ ఢిల్లీ నందు ప్రధానం చేయబడును. ఈ అవార్డులు పొందుటకు భారతీయ సంతతికి చెందిన, భారత దేశంలో నివసిస్తున్న బాలలు మరియు ఎవరికైతే 31-07-2026 నాటికి 18 సం||లు నిండని వారు మాత్రమే అర్హులు. అర్హులైన బాలలు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కొరకు ఆన్ లైన్ https://awards.gov.in ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ఇతర వివరముల కొరకు పై తెలిపిన వెబ్ సైట్ ను చూడవలసినదిగా కోరడమైనది. దరఖాస్తు లు ఆన్ లైన్ ద్వారా సమర్పించుటకు ఆఖరు తేది 31-07-2026.

జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.


భారతీయ సంతతికి చెందిన, భారత దేశంలో నివసిస్తున్న బాలలు మరియు ఎవరికైతే 31-07-2026 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండని వారు మాత్రమే అర్హులు.అర్హులైన బాలలు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కొరకు ఆన్‌లైన్ పోర్టల్ https://awards.gov.in ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా సమర్పించుటకు ఆఖరు తేదీ: 31-07-2026. ఇతర పూర్తి వివరాల కొరకు పైన తెలిపిన వెబ్ సైట్ ను చూడవలసినదిగా కోరడమైనది. పల్నాడు జిల్లాలోని అర్హత మరియు ప్రతిభ గల బాలబాలికలు ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

## మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ బీసి నాయకుడు!

## ఎదుగుదల , ప్రజల ఆదరణ చూడలేకనే కాంట్రవర్సీ ప్లెక్సీలు

**-తీవ్రంగా ఖండించిన ఆల్ ఇండియా కోలి సమాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రొట్టం భూపతి ముదిరాజ్**

**జనసముద్రంన్యూస్, జూన్ 2:**
హైదరాబాద్ లోని కొన్ని ప్రాంతాలలో మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను టార్గెట్ చేస్తూ కొన్ని ప్లెక్సీ లను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఈ ప్లెక్సీలు ఆయనను రాజకీయంగా ఎదుర్కోలేక దొంగ చాటున మా నాయకుని పై బురద చల్లడానికి కట్టినవి అని, వీటి వల్ల మా నాయకున్ని ఎవరు ఏమి చేయలేరని ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ రొట్టం భూపతి ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపినారు. ఎవరు ఎన్ని కుట్ర ప్రయత్నాలు చేసినా తెలంగాణలో బీసీ నాయకుడు అంటే ప్రతి ఒక్కరూ ఈటెల రాజేందర్ పేరే చెబుతారని భూపతి ముదిరాజ్ తెలియజేశారు. సొంత పార్టీ వాళ్ళు ప్లెక్సీలను ఏర్పాటు చేశారా లేక ఇతర పార్టీల వారు ఏర్పాటు చేశారా అనే విషయాన్ని తెలంగాణా ప్రజలు గమనిస్తున్నారని, కాంట్రవర్సీ ప్లెక్సీలు కట్టి పాలిటిక్స్ ను ప్రభావితం చేస్తామని



కొందరు ఊహించు కోవడం మూర్ఖత్వం అని, ఇలాంటి చిల్లర పనులు చేయడం వల్ల వారి పరువే పోతుందని అన్నారు. ఎంపి ఈటెల రాజేందర్ ది ఒకరికి మరొకరికి మధ్య విభేదాలు సృష్టించే స్వభావం కాదని, అందరితో కలిసి కట్టుగా నడిచే గుణం అని, ఏ పార్టీలో ఉన్నా పార్టీ సిద్ధాంతాలకు, పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పని చేసే గుణం ఆయనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కోలి సమాజ్ ప్రెసిడెంట్ కొడిమెల హనుమంతరావు ముదిరాజ్, కోలి సమాజ్ నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసీ చట్టాలను నిర్వీర్యం చేయమంటున్న జిల్లా ఉన్నతధికారులు:భారత్ఆదివాసీపార్టీ

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది జూన్ 2**
పాడేరు అల్లూరి జిల్లా
ఐదో షెడ్యూల్డ్, భూబదాలయింపు నిషేధ చట్టాలైనా 1917,1/59,1/70 లను నిర్వీర్యం చేయమని జిల్లా ఉన్నతధికారులు తహసీల్దార్, ఉపతహాశీల్దార్ లపై మౌఖిక అదేశాలు జారీ చేస్తున్నారని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొట్టడం రాజబాబు తీవ్రమైన ఆరోపణ చేసారు.కొయ్యూరు మండలంలో గల ఆడాకుల, ఆర్ కొత్తూరు గ్రామాలు సంపూర్ణంగా ఐదో షెడ్యూల్ భూభాగంలో గల ఏజెన్సీ గ్రామాలు. ఆ గ్రామాలలో నివాసం ఉంటున్న గిరిజనేతరులు తాము సాగు చేసుకొంటున్న భూములను వెబ్ ల్యాండ్ లో పెట్టి,పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని గత కొంత కాలంగా కోరడం విదితమే. ఐదో షెడ్యూల్డ్ భూభాగంలో ఆదివాసీలకు తప్పా ఇతరులకు ఎటువంటి హక్కులు లేవు, అఖరికీ మైదాన ప్రాంత గిరిజనులకు కూడా ఈ ఐదో షెడ్యూల్డ్ ప్రాంతంలో ఎటువంటి హక్కులు లేవు. కానీ ఆడాకుల, ఆర్.కొత్తూరు గ్రామాలలో నివాసం ఉంటున్న గిరిజనేతరులు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుండి కొత్తగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లా



కలెక్టర్లు మారి కొత్త కలెక్టర్ వచ్చినప్పుడల్లా మేం సాగుచేసుకొంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరడం, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి కల్పించుకొని ఈ ప్రాంతం ఐదో షెడ్యూల్డ్ ప్రాంతం, ఇక్కడ గిరిజనేతరులకు భూమి పైనా ఎటువంటి హక్కులు లేవని చెప్పడం జరుగుతుంది.దాంతో జిల్లా కలెక్టర్లు వెనక్కి తగ్గడం జరుగుతుంది.ఐదో షెడ్యూల్డ్,భూబదాలయింపు నిషేధ చట్టాలు 1917,1/59,1/70 మరియు ఐదో షెడ్యూల్ ల గురించి జిల్లా మాజీ కలెక్టర్ దినేష్ కుమార్ కు పూర్తిగా వివరించాం. దాంతో ఆయన కూడా వెనక్కి తగ్గారు.దినేష్ కుమార్ బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో వచ్చిన కొత్త కలెక్టర్ ని ఆడాకుల, ఆర్ కొత్తూరు గ్రామాల గిరిజనేతరులు కలిసి తమ భూములను వెబ్ ల్యాండ్ లో పెట్టి, పట్టాలివ్వాలని గ్రీవెన్స్ కోరారు. గతంలో చాలామంది ఐఏఎస్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆడాకుల, ఆర్ కొత్తూరు గ్రామాల గిరిజనేతరులు వినతిపత్రాల ద్వారా తమ భూములకు పట్టాలివ్వాలని కోరారు, కానీ ఐదో షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులకు పట్టాలివ్వడానికి వీలు కుదరదని వెబ్ ల్యాండ్ పెట్టలేదు, పట్టాలివ్వలేదు. ఈ విషయాన్ని ప్రస్తుత జిల్లా అధికారులు తెలుసుకోవాలి. ఈ ప్రాంతం ఐదో షెడ్యూల్డ్ ప్రాంతం. భూబదాలలయింపు నిషేధ చట్టాలకు లోబడి ఉంది. షెడ్యూల్, నాన్ షెడ్యూల్ ప్రాంతాలలో పరిపాలన విధానం వేరు వేరుగా ఉంటుందన్న విషయాన్ని అధికారులు దృష్టిలో పెట్టుకోవాలి, అంతేకానీ తమ కింద స్థాయి అధికారులకు మౌఖిక అదేశాలు ఇచ్చి వెబ్ ల్యాండ్ లో పెట్టాలని, పట్టాలివ్వాలని చూస్తే చట్టపరమైన సమస్యలను ఎదుర్కొవలసి వస్తుందని, ముందుగా మండల స్థాయి అధికారులు ఇరుక్కుంటారని ఆయన హెచ్చరించారు.

## రామవరపాడులో 'కిషోరి వికాసం': స్మార్ట్ ఫోన్ వినియోగం, సైబర్ భద్రతపై అవగాహన.

**రామవరప్పాడు, జూన్ 02 జనసముద్రం ప్రతినిధి సురేష్**
రామవరప్పాడు సెక్టార్ పరిధిలోని రామవరపాడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో 'కిషోరి వికాసం' కార్యక్రమంలో భాగంగా స్మార్ట్ ఫోన్ వినియోగం, సైబర్ భద్రత మరియు ఆన్లైన్ రక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరికీ సైబర్ భద్రతపై అవగాహన ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. స్మార్ట్ ఫోన్ల వినియోగం మన దైనందిన జీవితంలో ఒక భాగం అయిపోయినప్పటికీ, దీనితోపాటే సైబర్ నేరాలు కూడా అంతే వేగంగా పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.లాటరీ వచ్చిందనో, బ్యాంకు ఖాతా బ్లాక్ అయిందనో వచ్చే నకిలీ ఎస్ఎంఎస్లు, ఈమెయిల్ లింకులు, వాట్సాప్ మెసేజ్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుర్గాప్రసాద్ సూచించారు. అనధికారిక వెబ్సైట్ల నుండి యాప్లు, ఏపీకె ఫైల్స్ డౌన్లోడ్ చేయడం వలన ఫోన్ హ్యాక్ అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కేవలం గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆపిల్ యాప్ స్టోర్ల నుండి మాత్రమే అధికారిక యాప్‌లను డౌన్లోడ్ చేసుకోవాలని, ఇన్స్టాల్





చేసేటప్పుడు అవి అడిగే పర్మిషన్లను గమనించి అవసరమైన వాటికే అనుమతి ఇవ్వాలని స్పష్టం చేశారు. ఓటీపీలు, యూపీఐ పిన్లను దొంగిలించి బ్యాంకు ఖాతాల నుండి డబ్బులు కాజేసే ఆర్థిక మోసాలు, నకిలీ అకౌంట్లు సృష్టించి వ్యక్తిగత ఫోటోలను మార్ఫింగ్ చేస్తూ వేధించే సోషల్ మీడియా నేరాల గురించి ఆయన వివరించారు. వీటికి చెక్ పెట్టేందుకు ఫోన్ లాక్‌లు, ఈమెయిల్, సోషల్ మీడియా ఖాతాలకు అక్షరాలు, నెంబర్లు, గుర్తులు కలిపి కష్టమైన పాస్వర్డ్లను వాడాలన్నారు. అన్ని ముఖ్యమైన అకౌంట్లకు టూ-స్టెప్ వెరిఫికేషన్ (2ఎఫ్ ఏ) ఆన్ చేసుకోవడం ద్వారా అదనపు రక్షణ లభిస్తుందని, ఫోన్ ఆపరేటింగ్ సిస్టం (ఓ ఎస్), యాప్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం ద్వారా భద్రతా లోపాలను సరిచేసుకోవచ్చని తెలిపారు. ఇదే సమయంలో ఉచిత పబ్లిక్ వైఫై ఉపయోగించి బ్యాంకింగ్ లావాదేవీలు లేదా వ్యక్తిగత లాగిన్లు చేయకూడదని, అపరిచిత లింకులను క్లిక్ చేయవద్దని పిలుపునిచ్చారు.
అనంతరం అంగన్వాడీ కార్యకర్త నాగలక్ష్మి మాట్లాడుతూ, ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే భయపడకుండా వెంటనే స్పందించాలని కోరారు. సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి కాల్ చేయవచ్చని లేదా అధికారిక వెబ్సైట్ ఝఝఝ.ఛఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ లో ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయవచ్చని ఆమె వివరించారు. ముఖ్యంగా ఆర్థిక మోసాలు జరిగిన వెంటనే సంబంధిత బ్యాంకుకు సమాచారం అందించి కార్డును, ఖాతాను బ్లాక్ చేయించుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏరియాలోని కిషోరీ బాల, బాలికలు, స్థానిక తల్లులు మరియు అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్లు బాగుపడేది ఎప్పుడో.....!ప్రయాణం సులువయ్యేది ఎన్నడో....!

## నరకకూపాలుగా మారిన రహదారులు

**-అడుగడుగునా గుంతలు,**
**-ప్రయాణికుల అవస్థలు..**
**-పట్టించుకోని అధికారులు**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు జూన్ 2**
నందవరం మండలంలో ఏ రోడ్డు చూసిన ఏమున్నది గర్వకారణం.. సమస్తం గుంతలమయం.. గతుకుల రోడ్లతో..ప్రయాణికుల అయోమయం.... అన్న చందంగా మారాయి. ఈ గుంతలరోడ్లపైన ఎన్నోసార్లు ఎంపీ, ఎమ్మెల్యే వెళ్లినా ఇంత వరకు రోడ్ల మరమ్మతులకు హామీలు తప్ప ఆచరణలో ఆమడదూరంగా ఉన్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నందవరం మండల కేంద్రం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్లు ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోకపోవడంతో రోడ్ల రూపురేఖలే మారిపోయాయి. ఫలితంగా ఈ రోడ్లపై కనీసం పాదచారులు కూడా నడవలేని పరిస్థితి



నెలకొంది. అడుగడుగునా గుంతలతో గంట ప్రయాణం రెండు గంటలు పడుతోందని ప్రయాణికులు వాపోతున్నారు. మరికొన్ని రోడ్లు వర్షం పడినపుడు కుంటలను తలపిస్తున్నాయి. ఎమ్మిగనూరు-నాగలదిన్నె ప్రధాన రహదారి నుంచి పూలచింత వరకు ఉన్న రోడ్డు 3 కిలోమీటర్లు అధ్వానంగా మారి రాకపోకలకు తీవ్రఅంతరాయం కలుగుతుంది. ఇదే ఎమ్మిగనూరు, నందవరం మీదుగా నాగలదిన్నె వరకు,అనేక గ్రామాలకు అనుసంధానంగా ఉండటం వల్ల నిత్యం వేలాది వాహనాలు వెళ్తుంటాయి. అడుగడుగునా గుంతలు, నరకకూపంగా మారడంతో ఈ రోడ్డులో ప్రయాణం అంటేనే భయపడుతున్నారు. ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చే అవకాశం ఉన్నా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే ఈ ఇరవై రెండు కిలోమీటర్ల మేర రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు. ఇదే రహదారి వల్ల తరచూ చిన్నపాటి ప్రమాదాలు జరుగుతున్నాయి.. ఇక వర్షాకాలంలో ఐతే చెప్పనవసరం లేదు అంతా గతుకులు, బురదమయం అవుతుంది అని స్థానికులు వాపోతున్నారు..
కనీసం ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఆర్ అండ్ బి, అధికారులు స్పందించి తక్షణమే సదరు రహదారీ యొక్క రూపురేఖలు మార్చుకోవాల్సిన అవసరం మనకెంతో అవసరం ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

## రోడ్డుపై ఇసుకను తొలగించాలి : పిక్కి నాగేంద్ర

## నాలుగు లైన్ల రహదారికి ఆనుకుని ఇసుక డంపింగ్ యార్డులు.

**-అధికారుల నిర్లక్ష్యం.**
**- సామాన్య ప్రజలకు రక్షణ ఏది?**

**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూన్ 2/ జనసముద్రం న్యూస్ :**
సీతానగరం మండలంలో ఇసుక లారీల మితిమీరిన వేగం, అక్రమ రవాణా వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారుల నిర్లక్ష్యంపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర మండిపడ్డారు. సింగవరం, రఘుదేవపురం, కాటవరం పరిధిలో రోడ్డు పక్కన కొండల్లా ఇసుక మేటలు వేయడం వల్ల, ఆ ఇసుక రోడ్డుపై పడి ద్విచక్ర వాహనదారులు జారిపడుతున్నారు. గాలికి ఇసుక కళ్లల్లో పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఇవి అధికారుల కళ్ళకు కనిపించడం లేదని అన్నారు. మే 31 సాయంత్రానికే ఇసుక రవాణా నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ, మైనింగ్ అధికారుల అండతో రాత్రి వేళల్లో భారీ లారీలతో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని ఈ కారణంగా





ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా అధికారులు తీరుతుందని, ప్రభుత్వం పేదలకు ఉచితంగా ఇసుక అవ్వాలని ఆలోచనతో ఉన్న అధికారుల తీరు తీవ్ర అసంతృప్తికి గురిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. రోడ్డుపై ఇసుకను తక్షణమే తొలగించకపోతే 'అర్ధనగ్న నిరసనలు' చేపడతామని హెచ్చరించారు. సోమవారం అర్ధరాత్రి కాటవరం పెట్రోల్ బంక్ సమీపంలో ఏపీ బీజేపీ ఎస్సీ మోర్చా స్టేట్ సెక్రటరీ మాట్లాడి వెంకట రమణ కారును ఒక ఇసుక లారీ బలంగా ఢీకొట్టిందని, ఈ ప్రమాదంలో ఆయన కాలుకు తీవ్ర గాయమైంది. బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నాగేంద్ర నేతృత్వంలో బీజేపీ నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. స్థానిక ఎస్ఐ హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యులు గూడపాటి జయరామ్, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.